ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 07, జులై 2026 16 పేజీలు



గాడి తప్పుతున్న లా అండ్ ఆర్డర్..

పెట్రేగిపోతున్న రౌడీయిజం. సెటిల్మెంట్ ల అడ్డాలుగా ఠాణాలు

గంజాయి, దొంగనోట్ల కేసుల్లో ఖాకీలు

కమిషనరేట్లో పోలీస్ గస్తీకి సుస్తీ

రాత్రి వేళల్లో కానరానికి పెట్రోలింగ్

జిల్లాలో వరుస చోరీ ఘటనలు

భూకబ్జాలు, డబుల్ రిజిస్ట్రేషన్ ల తో వికృత రూపం దాల్చిన ల్యాండ్ మాఫియా

కాసులు కురిపించే కేసులకే ప్రాధాన్యత ఇస్తున్న కొందరు అధికారులు

జిల్లాపై కొత్త పోలీస్ బాస్ "మార్క్" చూపిస్తారా..?

# డీజీపీ సాబ్ జర ఇదర్ దేఖో!

## పోలీస్ సంస్కరణలకు జిల్లాలో విఘాతం

8 వ పేజీలో...

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో డీజీపీ గా సివి ఆనంద్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన ఎన్నో నూతన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఆయన రాష్ట్ర పోలీస్ బాస్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పోలీస్ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు పునుకున్నట్లు తెలుస్తోంది.అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్ శాఖలో కొంగొత్త అంశాల కు అంకురార్పణ చేపట్టారు. ముఖ్యంగాఇక తెలంగాణా రాష్ట్రం లో ప్రెండ్లీ పోలీసింగ్ ఉండదు అంటూ సంచలన ప్రకటన చేసారు.ప్రజలకు పోలీసులపై ఉన్న పాతతరం భావాన్ని సమసిపోయేలా చెయ్యడమే కాక పోలీసులకు ప్రజలు జవాబుదారితనంగా ఉండాలనే విధంగా రూపకల్పన శ్రీకారం చుట్టారు



2వ పేజీలో...

## ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతంగా పోలీసు సేవలు

నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యమని, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందని, ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. ఆయన మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు .రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా

## శునకాలతో శోకాలు... అంజిలతో రంది

ఇల్లందు పట్టణంలో పురప్రజల అవస్థలు

చెట్ల మధ్యలవేలాడుతున్న విద్యుత్ వైర్లు

వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం

పట్టించుకోని పాలకులు, అధికారులు

వీధి కుక్కలు, కోతులు, పందులు చెత్తకుప్పలపై ఆవాసం



16 లో..

జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు

# సర్వం సిద్ధం

## ఈ నెల 9న సీఎం రేవంత్ రెడ్డి రాక

రైతులతో నేరుగా ముఖాముఖి కానున్న సీఎం..

జిల్లావ్యాప్తంగా తరలిరానున్న రైతులుసభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్

వివరాలు 2 లో..



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామం ఈ నెల 9న రాష్ట్ర రాజకీయాల కేంద్రబిందువుగా మారనుంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఖిరైతు ఆశీర్వాదఖి కార్యక్రమం ముగింపు సభ ను జగన్నాథపురంలో నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నందున జిల్లా యంత్రాంగం అన్ని శాఖలను సమన్వయం చేస్తూ ఏర్పాట్లను వేగవంతం చేసింది. గత నెల 30వ తేదీన జగన్నాథపురంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. ఆ సభ వేదిక నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాల్సి ఉంది. అయితే సభ రద్దు కావడంతో అదే రోజున హైదరాబాదులోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతు భరోసానిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఆ రోజు నుండి ప్రతిరోజు రైతు భరోసానిధులు రైతుల ఖాతాలో జమ అవుతూనే ఉన్నాయి. తొలి రోజు ఎకరాకు ఆ తర్వాత రెండు ఎకరాలు మూడు ఎకరాలు నాలుగు ఎకరాలు ఐదు ఎకరాలు ఆర్ ఎకరాలు 7 ఎకరాల వరకు రైతు భరోసానిధులు విడుదలయ్యాయి. సీఎం జగన్నాథపురంలో నిర్వహించే సభ రోజు వరకు కూడా భరోసా అనేది విడుదలవుతాయని అధికారులు పేర్కొంటున్నారు

## జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సమీప జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా సభా ప్రాంగణం, పార్కింగ్, తాగునీరు, వైద్య శిబిరాలు, విద్యుత్, పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్లు సోమవారం సభ వేదికను పరిశీలించారు.వేలాది మంది రైతులు కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదికతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీలను సిద్ధం చేస్తున్నారు. సభా ప్రాంగణంలో వర్షం ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. సభ నేపథ్యంలో జగన్నాథపురం గ్రామంలో సందడి నెలకొంది. గ్రామంలోని ప్రధాన రహదారులను మరమ్మతు చేయడం, పారిశుద్ధ్య పనులు చేపట్టడం, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సభా ప్రాంగణానికి వెళ్లే రహదారులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రైతు ఆశీర్వాద ముగింపు సభ విజయవంతం కావడానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా చర్యలు వేగవంతం చేశారు.

### సభాస్థలి ఎంపికపై నిర్లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించిన స్థలం ఎంపిక చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించినట్లుగా స్పష్టంగా తెలుస్తుంది. జగన్నాథపురం గ్రామంలో ప్రస్తుతం సభ నిర్వహించే స్థలం నల్లరేగడి భూములు కావడంతో చిన్నపాటి వర్షానికి చిత్తడి అవుతున్నాయి. గత నెల 30వ తేదీన వర్షం కారణంగా సభ రద్దు కావడం తిరిగి ఈనెల తొమ్మిదో తేదీన సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మరోమారు రైతుల్లో ఆందోళన కలుగుతుంది. గత మూడు రోజుల నుండి జిల్లాలో అడపాదడపా వర్షాలు కురవ కురుస్తున్నందున సభకు ముందు రోజు వర్షం కురిస్తే మళ్లీ రద్దు అవుతుందా లేదా అలాగే నిర్వహిస్తారా అనే గందరగోళం నెలకొంది. జగన్నాథపురం గ్రామంలో కాకుండా వేరే చోట ముదిగొండలో గాని మధురలో గాని నిర్వహిస్తే ఇంతటి ఇబ్బందులు తలెత్తే ఇక అతని కొంతమంది రైతులు చేరుకుంటున్నారు.

## ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగుతున్నామని తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్రపోషిస్తోందన్నారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. తొలుత డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మణుగూరు డీ ఎస్పీ వి. రవీంద్రారెడ్డి, మణుగూరు ఏరియా జీ ఎం దుర్గం రామచందర్, ఏజీఎం (పర్సనల్ ) ఎస్ రమేష్,సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు



**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర



టిఎస్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాదా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి జలకళ

### 13.8 అడుగుల వద్ద నిలకడగా ప్రవాహం

### స్తబ్దతగా ఉండే అవకాశం

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త**



భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం సోమవారం క్రమంగా పెరిగింది. ఇసుక ఎడారిని తలపించిన గోదావరి ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా సోమవారం సాయంత్రం ఏడు గంటలకు 13.8 అడుగుల వద్దకు చేరుకొని పరవళ్లు తొక్కుతుంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, రాగల కొన్ని గంటల పాటు నది ప్రవాహంలో పెద్దగా మార్పులేమీ ఉండకపోవచ్చని, వరద ఉధృతి కొంతకాలం పాటు స్తబ్దతగా (యథాతథంగా) కొనసాగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువన వర్షపాతం తగ్గడంతోనే ఈ పరిస్థితి నెలకొందని, అయితే నది పరివాహక ప్రాంత ప్రజలు ప్రవాహ సరళిని గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. భద్రాచలం వద్ద వరద పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ నాయకుడు విష్ణు కుటుంబానికి ఆర్థిక సాయం

### ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పది వేల రూపాయలు అందజేసిన సర్పంచ్ మోహన్ రెడ్డి

**మహదేవపూర్, జులై 6, ప్రభాతవార్త**



ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో దుర్మరణం పాలైన చకినారపు విష్ణు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాళేశ్వరంలోని విష్ణు నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విష్ణు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతున్న తరుణంలో విధి వక్రీకరించి విష్ణును దూరం చేయడం అత్యంత బాధాకరమన్నారు. అధైర్యపడవద్దని, కాంగ్రెస్ పార్టీ పక్షాన విష్ణు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, మాజీ ఎంపీపీ బందెల సత్తెమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ జానీ, గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, యూత్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, ముస్తఫా తదితరులు పాల్గొని విష్ణు కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

## వార్డు సభ్యులకు పంచాయతీ పాలనపై అవగాహన

**మరిపెడ,జులై6,ప్రభాతవార్త:** మండలంలోని గిరిపురం గ్రామపంచాయతీ పరిధి రైతువేదికలో గ్రామపంచాయతీ నూతన వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీవో సోంలాల్ హాజరై శిక్షణ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, గ్రామపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన తదితర అంశాలపై నూతన వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సర్పంచ్ నీలాసైదులు, ట్రైనర్లు రామోజీ,సుమన్, వెంకన్న, దేవయ్య, పంచాయతీ కార్యదర్శులు విజిత, మమతశ్రీ, అశోక్, ఉమేష్, ఆపరేటర్ ఉమేష్‌తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కామేపల్లి, జూలై 6 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం, కామేపల్లి గ్రామానికి చెందిన 50 కుటుం బాలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైవివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఆయా పార్టీలకు



రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.పెరుగు హుస్సేన్, అమిరినేని శ్రీనివాస్ రావు,అజ్మీర బాసు, భూక్యా దేవిలాల్,తంగిళ్ళపల్లి కృష్ణవేణి, పెరుగు ప్రసాద్,ఎనిక హన్మంతరావు,కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, భూక్యా సుమన్ నాయక్, లావుడియా కిషన్,భూక్యా సాయి కుమార్, అజ్మీర నరేష్,లావుడియా పీక్లా తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే కోరం కనకయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయ ల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య,జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరేమ్ రవి, కొండాయిగూడెం సొసైటీ ఛైర్మన్ ధనియాకుల హనుమంతరావు, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూదనపు కోటయ్య, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, అజ్మీర రవి, అజ్మీర భాస్కర్, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్,కామేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా సీతారాములు త దితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వైద్య పరీక్షలు..

### డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకుడికి మూడేళ్ల జైలు

**కొత్తగూడెం లీగల్, జూలై 6 (ప్రభాతవార్త):**

లైసెన్స్ లేకుండా వైద్య నిర్ధారణ (డయాగ్నస్టిక్) పరీక్షలు నిర్వహించిన కేసులో డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకుడికి దమ్మపేట జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జి. అశ్విని అశ్వారావుపేటలో మార్త పెద్దిరాజు నిర్వహిస్తున్న సాగర్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను తనిఖీ చేయగా, చట్టబద్ధమైన లైసెన్స్ లేకుండానే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఇది సంబంధిత డ్రగ్స్ చట్టం ప్రకారం నేరమని కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా నలుగురు సాక్షులను కోర్టు విచారించగా, నిందితుడు మార్త పెద్దిరాజుపై అభియోగాలు రుజువయ్యాయి. దీంతో దమ్మపేట జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ బి. భవాని నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువ రించారు. ఈ కేసులో ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్. శ్రీధర్ వాదనలు వినిపించారు.

## మద్యం మత్తులో ఇసుక లారీ డ్రైవింగ్

### ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని భద్రాచలం సీఐ నాగరాజు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన ఒక వ్యక్తికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ మేరకు పట్టణ సీఐ నాగరాజు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. భద్రాచలం టౌన్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో ఒక వ్యక్తి మద్యం సేవించి (మందు త్రాగి) ప్రమాదకర రీతిలో ఇసుక లారీని నడుపుతూ పట్టుబడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసి, సదరు ముద్దాయిని సోమవారం స్థానిక స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచడం జరిగిందని,కేసు పూర్వాపరాలను పరిశీలించిన స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాందాస్, నేరం రుజువు కావడంతో ముద్దాయికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని వెల్లడించారు.ప్రాణాలకు ముప్పు తెచ్చేలా మద్యం మత్తులో వాహనాలు నడిపి కుటుంబాలను రోడ్డున పడేయవద్దని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే కఠిన శిక్షలు తప్పవని ఈ సందర్భంగా సీఐ నాగరాజు హెచ్చరించారు.

## కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి అరెస్ట్

**కల్లూరు, జూలై 06, (ప్రభాతవార్త**

చెడు వ్యసనాలకు బానిసై, వివిధ నేరాలకు పాల్పడుతూ పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన అంబేద్కర్ నగర్ కాలనీ కల్లూరు కు చెందిన కొత్తపల్లి సీతారాములు తన కన్న కొడుకునే హత్య చేసి పరారీలో ఉండగా కల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై హరిత తో కలిసి వివరాలు వెల్లడించారు. కొత్తపల్లి సీతారాములు



ప్రస్తుతము తన వద్ద చెడు వ్యసనాలకు సరిపడ డబ్బులు లేకపోవడంతో అతను కుటుంబము తో సహా ఉంటున్న ఇల్లు అమ్మకానికి బేరాలు తీసుకొస్తుండగా అతని భార్య మరియు కుమారుడు కిరణ్ కుమార్ ఒప్పుకోకపోవడంతో మరియు పలుమార్లు సీతారాములు కుమారుడిని ఇల్లు ఖాళీ చేయమని చెప్పినా వినకపోవడంతో, కుమారుడిని చంపితేనే అతడికి ఇల్లు అమ్ముకోవడం వీలు పడుతుందని భావించి, ముందస్తు ప్లాన్ ప్రకారం సదరు ముద్దాయి సీతారాములు ఈ నెల 3న సాయంత్రం తన కుమారుడిని కల్లూరు లో ఉన్న ఒక బెల్ట్ షాప్ కి తీసుకువెళ్లి మద్యం తాపించి మరలా ఇంటికి తీసుకొని వెళ్లి అతను మద్యం మత్తులో గాఢ నిద్రలో మంచంపై పడుకొని ఉండగా, సదరు సీతారాములు ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం కిరణ్ కుమార్ తలపై రోకలి బండతో గట్టిగా మోది, గాయపరచగా సదరు కిరణ్ కుమార్ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుచుండగా, అతడు చనిపోయాడని భావించి సీతారాములు తన యొక్క ఆటోలో అక్కడి నుంచి పరారై, గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు మరియు విస్సన్నపేట ఏరియాలలో తిరుగుతూ సోమవారం కల్లూరు వైపునకు ఆటోలో వస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు అతని కోసం వెతుకుతున్న టీం లు ముగ్గు వెంకటాపురం గ్రామము వద్ద అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుదల చేశాడు. అతని వద్ద నుంచి ఆటో మరియు నేరానికి ఉపయోగించిన రోకలి బండ మరియు కత్తిని మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేసి ముద్దాయిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అని వారు తెలిపారు. తదుపరి ముద్దాయిని రిమాండ్ నిమిత్తం హాజరు పరచబడుతుంది అని తెలిపారు.




## కిడ్నాప్ ,పోక్సో కేసులో నలుగురి రిమాండ్

**కారేపల్లి జూన్ 6 (ప్రభాతవార్త**

ఇంటర్ చదువుతున్న ఓ బాలికను కిడ్నాప్ చేసిన నలుగురిపై కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కారేపల్లి ఎస్సై గోపి తెలిపారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ దుర్గాభవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ఖమ్మం పట్టణంలోని టేకులపల్లి ప్రాంతంలో నివాసముండే నిందితుడికి సహకరించిన మరో ముగ్గురు మహిళలను కూడా ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి

**కారేపల్లి జూలై 6 (ప్రభాతవార్త**

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం



చర్లపల్లిలో చోటుచేసుకుంది. బాధితుడు ఉన్నం నాగేశ్వరరావు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్లపల్లికి చెందిన పాడి గేదెలు సోమవారం మేతకు వెళ్ళి ఇంటికి తిరిగి వచ్చాయి. వాటిలో ఇంటి అవరణలో ఉన్న కోయ గుంజలకు కట్టివేశారు. కోయగుంజకు అనుకోని ఇనుప కడ్డీ ఉంది. దాని పైనుండి ఇంటికి విద్యుత్ సరఫరా అయ్యే సర్వీస్ వైరును లాగారు. పాడి గేదెను ఇనుప కడ్డీ అనుకోని ఉన్న గుంజ కు కట్టివేశారు. ఇనుప కడ్డికి కి సర్వీస్ వైరు జీ వైరు నుండి విద్యుత్ సరఫరా అయి పాడి గేదెకు విద్యుత్ షాక్ తగలింది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. దీనికి సంబంధించి బాధిదు ఉన్నం నాగేశ్వరావు విద్యుత్ అధికారులకు, పశువైద్యాధికారులకు పిర్యాదు చేశారు.

## కూల్ డ్రింక్ తెచ్చే లోపు గల్లా పెట్టెతో యువకుడు పరారు

### వెండి పట్టీలు, నగదు చోరీ గుర్తించి పోలీసులకు పట్టించిన వైనం

**నేలకొండపల్లి, జూలై 6 (ప్రభాతవార్త) :**

ఓ వృద్దుల కిరాణ దుకాణం కు వెళ్లిన యువకుడు, కూల్ డ్రింక్ అడిగాడు, తెచ్చే సరికల్లా గల్లా పెట్టె పట్టుకుని పరారైయ్యాడు.దొంగను గుర్తించి పోలీసులకు అప్పగించిన ఘటన నేలకొండపల్లి మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బుద్దారం గ్రామానికి చెందిన కాటేపల్లి నాగమణి అనే వృద్దులాలు కిరాణం దుకాణం నిర్వహిస్తున్నారు. చెరువు మాధారం గ్రామానికి చెందిన ఓ యువకుడు సోమవారం సదరు కిరాణం దుకా ణం వద్దకు వెళ్లి కూల్ డ్రింక్ కావాలని అడిగినాడు. వృద్దురాలు నాగమణి కూల్ డ్రింక్ తీసుకొచ్చే లోపు ఏకంగా గల్లా పెట్టెను చోరీ చేసి పరారయ్యాడు.బాధితురాలు బయటకు వచ్చి చూడగా కనిపించలేదు. గల్లా పెట్టె చూస్తే కనిపించటం లేదు.దీంతో స్థానికులను ఆసమయంలో వచ్చిన యువకుడు గురించి ఆరా తీశారు. ఆ యువకుడు చెరువుమాధారం గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. గల్లా పెట్టెలో రూ.4 వేలు నగదు, జత వెండి పట్టీలు ఉన్నాయని బాధితురాలు పేర్కోంది. బాధితుల బంధువులు చోరీ చేసిన యువకుడు ఇంటికి వెళ్లి విచారించగా నగదు మాత్రమే తీశానని చెప్పాడు. దీంతో సదరు యువకుడును పోలీసులకు అప్పగించారు.

## తన తండ్రిని ఆదుకోవాలని కుమారుడు కంటతడి

**తల్లాడ జూలై 6: (ప్రభాతవార్త**

..

తన తండ్రి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడని తమ వద్ద ఉన్న డబ్బులు ఇప్పటివరకు ఖర్చు చేశామని దాతలు సహకరించి తండ్రిని ఆదుకోవాలని కుమారుడు నాగుల్ మీరా విజ్ఞప్తి చేస్తున్నారు తన తండ్రి రెండుసార్లు మండల కో ఆప్షన్ సభ్యుడుగా పని చేశారని గుర్తు చేస్తూ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స కోసం ఇప్పటివరకు తమ వద్ద ఉన్న డబ్బులు ఖర్చు చేయడం జరిగిందని వైద్యులు బ్రెయిన్ సర్జరీ చేయగా 6 లక్షల ఖర్చు అవుతుందని చెప్పారని తన తండ్రి ఆసుపత్రి బెడ్ పై విగత జీవితం



ఉన్నాడని వైద్యానికి మరో 6 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో పరిస్థితి ధైర్యంగా మారిందని దాతలు ముందుకు వచ్చి తన తండ్రి ప్రాణాలు కాపాడాలని నాగుల మీద ప్రజల్ని వేడుకుంటున్నాడు తన తండ్రి ప్రాణాలు కాపాడుకోవాలని ఎదురు చూస్తున్నా తమకు సహాయం చేసేవారు 9704405 388(షేక్ నాగుల మీరా) గూగుల్ పే చేసి ఆదుకోవాలని ప్రాధేయపడ్డాడు

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**టేకులపల్లి, (ప్రభాతవార్త):**

టేకులపల్లి మండలం లో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు టేకులపల్లి ఎస్సై తిరుపతి వివరాల ప్రకారం అనుమతి లేకుండా డ్రైవర్ మాలోత్ సురేందర్ తండ్రి పాప 23 సం" వ్యక్తి మంగ్య తండ గ్రామం కొత్త తండా జి గ్రామపంచాయతీ భానోత్ శంకర్ ట్రాక్టర్ ఓనర్ తండ్రి మంగ్య మంగ్య తండ కొత్తజంట జి పంచాయతీ అను వ్యక్తులపై కేసు నమోదుచేసి ట్రాక్టర్ సీజ్ చేసినట్లు తెలిపారు

# హక్కుల అమలులో ప్రభుత్వాలు విఫలం

**- మాజీ డీజీపీ డా.పూర్ణచంద్రరావు**

**- ఐదు రాష్ట్రాల ఆదివాసుల ఐక్యగర్జన విజయవంతం**

**- 5వ షెడ్యూల్ సంపూర్ణ అమలు, ప్రత్యేక మత కోడ్ కోసం డిమాండ్**





**భద్రాచలం ప్రభాతవార్త:** ఆదివాసుల రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఐదు రాష్ట్రాల ఆదివాసీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలంలోని హరిత ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత ఆదివాసీ రాజ్యాంగ హక్కులు-సంస్కృతి పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సమావేశం విజయవంతమైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వందలాది మంది ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో ఆదివాసీల స్వయంపాలన, హక్కుల సాధనకై 10 కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. చందా లింగయ్య దొర అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే లక్కె రాజారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ డిజిపి పూర్ణచందర్రావు మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన రక్షణలను ప్రభుత్వాలు సమర్థంగా అమలు చేయకపోవడం వల్లే దేశవ్యాప్తంగా ఆదివాసులు తమ భూములు, అడవులు, సహజ వనరులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన సమాజంలో ఆదివాసులు కీలక శక్తి అని, బీసీ-ఎస్సీ-ఎస్టీ-మైనారిటీల ఐక్యత ద్వారానే నిజమైన రాజకీయ సాధికారత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఐక్యగర్జనలో తెలంగాణ నుంచి డా. చాందా లింగయ్య దొర, ఏపీ నుంచి మాజీ ఎమ్మెల్యేలు లక్కె రాజారావు, కె. లక్ష్మణమూర్తి, ఛత్తీస్‌గఢ్ నుంచి మాజీ ఎమ్మెల్యే మనీష్ కింజల్, మాజీ మంత్రి కవాసి లఖ్మా, ఒడిశా నుంచి మాజీ ఎమ్మెల్యే మనస్ మడ్కి, మహారాష్ట్ర నుంచి మాజీ మేయర్ మరాపా బాబూరావు, కుమ్రే పాండురంగం, సువర్ణ వాడ్కరే తదితర ప్రముఖ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఆదివాసుల భూములు, అడవులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బహుజన ఐక్యత ద్వారానే రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, ఆదివాసుల రాజకీయ సాధికారత సాధ్యమని వెల్లడించారు.

# రూ.1.20 కోట్లతో 15 నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం

**- ప్రారంభించిన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో రూ. 1.20 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 15 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వారు అధికారికంగా ప్రారంభించారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ జీవన్ కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ, మెడికల్ కాలనీ, ఐటిడిఏ రోడ్, సెంట్ పాల్స్ స్కూల్ సమీపం, వెంకటేశ్వర కాలనీ, రాజుపేట కాలనీల్లో కాలంగా వేధిస్తున్న లోవోల్టేజ్ సమస్యను గుర్తించి, విద్యుత్ శాఖ అధికారులు ఈ 15 నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. దీనితో ఆయా కాలనీల ప్రజల విద్యుత్ ఇబ్బందులు తొలగిపోనున్నాయని తెలిపారు. అదేవిధంగా ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ నరసింహారావు, ఏఈ రాజారావు, వారి సిబ్బంది వెంకట్రాజు, సత్యనారాయణ, మూర్తి, టి. ప్రసాద్, రమేష్, రామకృష్ణ, ఉదయ్, శ్రీనివాస్, రవి, ఏడుకొండలు, త్రినాధ్ రెడ్డి, జగదీష్, శ్రీను ఖలీమ్, మురళి, యుగంధర్, రాజు, బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, పెద్దినేని శ్రీనివాస్, దారపునేని రాంబాబు, కొప్పుల శ్రీను, యూత్ నాయకులు గాడి విజయ్, మహిళా నాయకురాళ్లు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు మరో ఇద్దరికీ మేవా ఆర్థికసాయం



**సారపాక, ప్రభాతవార్త:** సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కేంద్రంనికి చెందిన ఇద్దరికీ వైద్య ఖర్చులకోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ ఆశ అనే మహిళ నోటి క్యాన్సర్ అని నిర్ధారణ కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ చికిత్స అందిస్తున్నారు. గత డిసెంబర్ నెలలో ఈమెకు మేవా ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆమె ఆరోగ్యం కొంతవరకు కుదుటపడటంతో మరోసారి వైద్య ఖర్చుల నిమిత్తం మేవా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆశ కి మేవా వెల్ఫేర్ సొసైటీ తరుపున మరోసారి రూ. 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ను అందజేశారు. మండల కేంద్రం లోని గౌతంపురం కాలనీ కి చెందిన షేక్ మహబూబ్ అలీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకుంటున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి మేవా కమిటీ తరఫున వారికి కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మేవా ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. మహబూబ్ అలీ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా గ్రామ పెద్దలు షేక్ దస్తగిరి. మహమ్మద్ ఇమ్రాన్. సోహెల్ పాషా. ఖమర్. అబ్దుల్ సలీమ్. రెహమాన్.గౌస్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యులు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామపంచాయతీకి చెందిన వార్డ్ సభ్యులు కొమరం లక్ష్మి, పర్శిక శ్రీదేవి సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రజాసేవలో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముర్రం వీరభద్రం నారాయణరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బ వేణు తోట రమేష్ మాజీ సర్పంచ్ తెల్లం రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# భద్రాచలం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం

**- రాబోయే గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తాం**

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు రాబడతాం**

**- ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలిపేందుకు, రాబోయే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావు స్పష్టం చేశారు. భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావు అధ్యక్షతన విస్తృత స్థాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని పలు పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పనపై ఇప్పటి నుంచే ప్రత్యేక నిధులు కేటాయించి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు రాబట్టేందుకు సంయుక్తంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే పుష్కరాల కోసం భద్రాచలంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు. మౌలిక వసతుల కల్పన, నియోజకవర్గంలోని రహదారుల మరమ్మతులు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణ, ప్రజా సమస్యల పరిష్కారంకు క్యాంప్ ఆఫీస్ వేదికగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల తక్షణ పరిష్కారం చేస్తామన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, రెండో వార్డు మెంబర్ బొంబోతుల రాజీవ్, కాంగ్రెస్ నాయకులు రత్న రమాకాంత్ ,భీమవరపు వెంకటరెడ్డి ,గాడి విజయ్,ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జిసిడిఓ మంగతాయారు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (జి సి డి ఓ) అలివేణి మంగతాయారు సోమవారం సందర్శించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న విద్య సదుపాయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థుల్లో ఉన్నవిద్యా సామర్థ్యాన్ని ఆమె పరిశీలించారు పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆమె తెలిపారు విద్యార్థినిలకు అందుతున్న భోజన సదుపాయాన్ని ఆమె పరిశీలించారు అనంతరం లింగాపురం ఆదర్శనగర్ కాలనీ లో ఉన్న జిపిఎస్ పాఠశాలను ఆమె సందర్శించారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు.

# హాస్పిటల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- మెయిన్ హాస్పిటల్ పిట్ కమిటి సమావేశంలో**

**మిర్యాల రంగయ్య**



**కొత్తగూడెం టౌన్, జూలై 6 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సోమవారం ఎఐటీయూసీ పిట్ సమావేశం పిట్ కార్యదర్శి అనంతలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ... హాస్పిటల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సిఎంఓ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఎఐటీయూసీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, ఆసుపత్రిలో మెరుగైన పనివాతావరణం కల్పించడమే ఎఐటియుసి లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల ప్రభావంతో సింగరేణిపై పడుతున్న ఆర్థిక భారం, సంస్థ ఎదుర్కొంటున్న నష్టాలపై ఆయన వివరించారు. సింగరేణి పరిరక్షణకు కార్మికులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న నర్సులకు అదనపు వాష్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలపై కూడా విస్తృతంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఉపాధ్యక్షులు కిష్టాఫర్ పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బందికే క్రమశిక్షణ అనేది ముఖ్యం

**- సింగరేణి ఆస్తుల పరిరక్షణకు పాటుపడాలి...**

**- ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సేన్**



**కొత్తగూడెం, జూలై 6 ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే పునశ్చరణ శిక్షణా తరగతులలో భాగముగా సోమవారం నుండి రెండు వారాల పాటు కొత్తగూడెం ఎస్ పిసి ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన 79వ పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించే విధులతో ఉన్నత యాజమాన్యం సంతృప్తిగా ఉందని, క్రమశిక్షణ మెరుగు పడాలంటే శిక్షణ అవసరమని, దానికి తగిన రీతిలో యస్ పిసి ట్రైనింగ్ సెంటర్ ను అభివృద్ధి చేసేందుకు ఉన్నత యాజమాన్యం సిద్ధంగా ఉన్నదని, ఈ శిక్షణ ద్వారా నూతన విజ్ఞానాన్ని పునికి పుచ్చుకుని, అధునాతన సాంకేతిక విజ్ఞానముతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులను కాపాడాలని కోరారు. సెక్యూరిటీ సిబ్బందికి బేసిక్ ట్రైనింగ్, రిఫ్రెషర్ ట్రైనింగ్, ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్, అన్ ఆర్మ్డ్ కంబాట్ ట్రైనింగ్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో శిక్షణనివ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా, రిఫ్రెషర్ ట్రైనింగ్ లో పి.టి., డ్రిల్, సెక్యూరిటీ ఆపరేషన్స్ మూడు విభాగాల్లో శిక్షణ నివ్వడం జరుగుతుందని, శారీరక, మానసిక ధారుఢ్యం కొరకు పి.టి., డ్రిల్, మరియు సెక్యూరిటీ ఆపరేషన్స్ లో బోధన ద్వారా సెక్యూరిటీకి సంబంధించిన విధులలో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకుని, సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ఫస్ జనరల్ అసిస్టెంట్స్ వెబ్ కౌన్సిలింగ్ తాత్కాలికంగా నిలిపివేత...





**కొత్తగూడెం టౌన్, జూలై 6 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియాలో భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులతోనే సర్ఫస్ కన్వర్షన్ చేపట్టి, ఏరియాలో ఖాళీగా ఉన్న సర్ఫస్ జనరల్ అసిస్టెంట్స్ పోస్టులను భర్తీ చేయాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి యాజమాన్యంపై నిరంతరం ఒత్తిడి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ.. ఈ సమస్యను ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, భూగర్భ గని కార్మికులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఎఐటియుసి ఒత్తిడి ఫలితంగా, ఈ నెల 8వ తేదీన నిర్వహించాల్సిన సర్ఫస్ జనరల్ అసిస్టెంట్స్ వెబ్ కౌన్సిలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు యాజమాన్యం గుర్తింపు సంఘం ఎఐటియుసికి తెలిపిందన్నారు. అండర్‌గ్రౌండ్ కార్మికుల సర్ఫస్ కన్వర్షన్ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, మణుగూరు సర్ఫస్ జనరల్ అసిస్టెంట్స్ తో సంబంధం లేకుండా ముఖ్యంగా పివికె5 భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న అర్హులైన కార్మికులకే తొలి ప్రాధాన్యత కల్పించాలని ఎఐటియుసి డిమాండ్ చేసింది. అదేవిధంగా, సర్ఫస్ కన్వర్షన్ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బేరర్ హుమాయూన్, నాయకులు లక్ష్మీనారాయణ, సోమయ్య పాల్గొన్నారు.

# ప్రతి వినతికి నిర్దేశిత గడువులో పరిష్కారం చూపాలి...

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త:**

ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక భద్రత, ఇతర శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ, నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన వినతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని అన్నారు . ప్రజల వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి ఫలితాలు కనిపించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిరక్ష్యం, జాప్యానికి ఏమాత్రం తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ

**కొత్తగూడెం, జూలై 6 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో గల సెంట్రల్ వర్క్ షాప్, బిపవర్ హౌస్, 132 కెవి సబ్ స్టేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకుల చేతుల మీదుగా రక్షణ పరికరాలను సోమవారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్షణ పరికరాలను ఉపయోగించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, గాయాల పాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యూనియన్ విజ్ఞప్తి మేరకు సెంట్రల్ వర్క్ షాప్ హౌస్ కీపింగ్ కార్మికులకు షూస్, హెల్మెట్లు అందజేసిన కాంట్రాక్టర్ ఎం నరసింహారావుకి యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణా ఫర్ లు నాయకులు మురళి, సూపర్వైజర్ రవికుమార్, రాజేష్, సరోజ, రామ, కరీం, కనక లక్ష్మి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎమ్‌లకు సబ్ సెంటర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్ నిర్వహణ

**- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా జిల్లాలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాల్లో రెగ్యులర్ ఏఎన్ఎమ్‌లు విధుల్లో చేరిన నేపథ్యంలో, ఖాళీగా ఉన్న ఉప కేంద్రాలకు ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎమ్‌లను కేటాయించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ... కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, సీనియారిటీ మరియు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఉప కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతనంగా కేటాయించిన ఉప కేంద్రాల్లో ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎమ్‌లు వెంటనే విధుల్లో చేరి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు, చిన్నారులకు అవసరమైన ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా వైద్య సేవలు అందేలా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సూపరిటెంట్ డిప్యూటీడెమో నాగలక్ష్మి, డిపిఎంవో మోహన్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీనివాసరావు, రాంప్రసాద్, జానకి, సుశీల, ఉమాదేవి, విజయలక్ష్మి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# "సార్" ప్రక్రియ వేగవంతం చేయాలి

## - వీడియో కాన్ఫిరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**కొత్తగూడెం, జూలై 6 ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇందులో భాగంగా డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, సంబంధిత అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభించామని, ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి చేసి తిరిగి అందించిన వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) యాప్‌లో డిజిటైజేషన్ చేపట్టాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాల నమోదుకు వాలంటీర్ల సేవలను వినియోగించుకుని ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులకు సూపర్వైజర్లు, వాలంటీర్లు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌ను నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని సమీక్షి స్తున్నామని, జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశం లో సంబంధిత శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పర్యటన...

## - ఏఆర్ డీఎస్పీ నివాస గృహం, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గెస్ట్ హౌస్ ప్రారంభం

## - పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం

**కొత్తగూడెం క్రైమ్, జూలై 6 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ ని జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా పోలీసు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర డీజీపీతో పాటు మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్కి జిల్లా ఎస్పీ స్వాగతం పలికారు. అనంతరం మణుగూరులో నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ ప్రారంభించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏఆర్ డీఎస్పీ నివాస గృహాన్ని ప్రారంభించారు. అనంతరం 6వ బెటాలియన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గౌరవ వందనం స్వీకరించి, మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌డీఆర్‌ఎఫ్ రెస్క్యూ పరికరాలను పరిశీలించి, విపత్తు నిర్వహణలో సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. హేమచంద్రపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా నిర్మించిన పోలీస్ గెస్ట్ హౌస్‌ను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గెస్ట్ హౌస్‌లో కల్పించిన వసతులను పరిశీలించి, పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో రాష్ట్ర డీజీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి ఒక్కరూ వాటి నిర్మూలనకై కృషి చేయాలని, విద్యాసంస్థలు, యువతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రతి గ్రామం, కాలనీ, వ్యాపార సముదాయం, విద్యాసంస్థలు, ప్రజా రద్దీ ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల పట్ల సున్నితంగా స్పందిస్తూ, ప్రతి ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ అమలు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు మరింత ప్రాధాన్యత ఇస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0 సమర్థవంతంగా వినియోగించుకొని సమాచారాన్ని పొందుపరచాలని సూచనలు చేశారు. ఇండస్ట్రియల్ దొంగతనాలు పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాల దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. జిల్లాలో పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరస్తులకు చట్టపరంగా శిక్షలు పడేలా పటిష్టమైన దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, డీఎస్పీలు, సీఐలు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబూ జగజ్జీవన్ రాం వర్ధంతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 6:**



దేశ మాజీ ఉప ప్రధాని, దళితుల ఆరాధ్య దైవం బాబూ జగజీవన్ రాం వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరయ్యారు. బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి మూడు పర్యాలు కేంద్ర మంత్రి, దేశ ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రాం దేశానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. 1971లో జరిగిన భారత్, పాకిస్తాన్ యుద్ధం సమయంలో రక్షణ మంత్రిగా ఆయన భారత బలగాలను ముందుకు నడిపించి ప్రాణనష్టం జరగకుండా కాపాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ జిల్లా నాయకులు మోదుగు రామకృష్ణ, నాయకులు పోతురాజు నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ దేవరకొండ కిరణ్, మంద సురేష్, ఎలకపల్లి నరేష్. పణితి వెంకటేశ్వర్లు, పత్తిపాటి మోహన్, అరుణ్, నారపోగు చిన్న నరసింహారావు, మంద దేవేందర్, పోతురాజు ఆనందరావు, పెద్ద నరసింహారావు, కొండ్రు మహేష్, మంద రమేష్, మంద కిషోర్, గోలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చాతకొండ 6వ బెటాలియన్‌ను సందర్శించిన డీజీపీ సి.వి. ఆనంద్

## - ఎస్‌డీఆర్‌ఎఫ్ పరికరాల పరిశీలన

## - అభివృద్ధి పనులపై సమీక్ష

**లక్ష్మీదేవిపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చాతకొండలోని 6వ బెటాలియన్‌ను తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ సోమవారం సందర్శించారు. ఆయనతో పాటు వరంగల్ రేంజ్ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు పాల్గొన్నారు. బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది డీజీపీకి గౌరవ వందనం సమర్పించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డీజీపీ బెటాలియన్ ఆవరణలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. తదుపరి ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది వినియోగిస్తున్న రెస్క్యూ పరికరాలను పరిశీలించిన ఆయన, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో వాటి వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. పరికరాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచడంతో పాటు సిబ్బంది నిరంతర శిక్షణ ద్వారా విపత్తు నిర్వహణలో మరింత సమర్థవంతంగా సేవలందించాలని సూచించారు. అనంతరం కమాండెంట్‌తో సమావేశమైన డీజీపీ బెటాలియన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, శిక్షణా కార్యక్రమాలు, సిబ్బంది సంక్షేమం, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, కె. శంకర్, బి. మరియధాసు, ఏ.వి. రమణయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సత్యవతి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ముగిసిన స్పాట్ అడ్మిషన్లు..

**అన్నపురెడ్డిపల్లి, జులై 06, ప్రభాతవార్త:**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో సోమవారం జరిగింది. గురుకులంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యాభ్యాసంకు విద్యార్థులతో నిర్వహించిన ప్రవేశాలు కార్యక్రమంను సోషల్ వెల్ఫేర్ భద్రాద్రి జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పర్యవేక్షి ంచారు. స్పాట్ అడ్మిషన్లకు తల్లిదండ్రులతో విద్యార్థులు సకాలంలో హాజరు కాగా పలు కళాశాలలోని ఆర్ట్స్. సైన్స్ గ్రూపుల్లో 174 సీట్లు ఖాళీలకు 146 మంది విద్యార్థులు అర్హులయ్యారు. ప్రవేశాల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించామని. జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ టి బాలరాజు, పాల్వంచలోని ఉన్నత ప్రమాణాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం అన్వేష్, మణుగూరు సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కె నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శంకర్, పలువురు లెక్చరర్లు, కళాశాలల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో శాంతయ్యకు ఘన సన్మానం...

**- నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో విశిష్ట సేవలు...**

**చింతకాని ప్రభాతవార్త జూలై 6:**

40 ఏళ్లగా ఉద్యోగ సేవలు అందించిపదవీ విరమణ పొందిన నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను సీపీఎం నాయకులు ఘనంగా సన్మానించారు.. నాగులవంచలోని వీవీసీ కళ్యాణ మండపంలో నిర్వహించిన సీపీఎం శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంలో అంబటి శాంతయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. విద్యా సేవలను గుర్తించి సమాజం గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సేవలందించిన వ్యక్తులు యువతకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, సీపీఎం డివిజన్, మండల నాయకులతో పాటు తోటకూరి వెంకటనరసయ్య, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరబొయిన కొండలరావు, మేరా సాహెబ్, అన్నేగాని వీరబాబు, సామినేని అప్పారావు, కన్నెగాని కృష్ణ, అంబటి ఖాదర్, మర్రి శ్రీను, కంభం శ్రీను, హుస్సేన్ సాహెబ్, యరదేశి నరసింహారావు, లింగం సైదులు పాల్గొన్నారు.




# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**- మాజీ సర్పంచు దంపతులకు పలువురు ప్రశంసలు**

**చింతకాని ప్రభాతవార్త జూలై 6:**



మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామామూలో నిరుపేద కుటుంబానికి చెందిన మడుపల్లి గురువులు తన మనమరాలు శిరీషను చిన్ననాటి నుంచే పెంచి పోషించి పెళ్లి చేయటానికి సిద్ధపడ్డాడు ... గురువులు బిడ్డ సాయిని రమాదేవి అల్లుడు సాయిని జానయ్య శిరీష పుట్టినప్పుడే చనిపోవడంతో అప్పటినుంచి తన తాతయ్య దగ్గరి ఉంచుకొని పెంచుకున్నాడు అటువంటి నిరుపేద కుటుంబానికి చెందినగురువుల మనవరాలు సాయిని శిరీష వివాహానికి లచ్చగూడెం మాజీ సర్పంచ్ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు ఝాన్సీ దంపతులు ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనిచ్చారు వృద్ధుడైన గురువులు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సహాయం చేయటం ఎంతో హర్షించదగిన విషయమని పలువురు ప్రముఖులు సర్పంచ్ దంపతుల పై ప్రశంసల జల్లు కురిపించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకెళ్లాలి

**- ప్రభుత్వ విద్యా రంగసంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- ప్రిన్సిపల్ డా ఎం.రవీంద్ర రెడ్డి**

**మధిర జూలై 6 ప్రభాతవార్త:**



విద్యార్థులు భవిష్యత్తు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం రవీంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మధిరలోని డిగ్రీ కళాశాల లో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ కళాశాల విద్యా విధానం, నిబంధనలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. కళాశాల అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు.అధ్యాపకురాలుడా. ఎస్. ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు.అనంతరం అధ్యాపకులు కళాశాల అకాడమిక్ క్యాలెండర్, హాజరు నిబంధనలు, పరీక్షల విధానం, గ్రంథాలయ వినియోగం, విద్యార్థి సహాయ కార్యక్రమాలు, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన....

- బహిరంగ సభకు జిల్లా అధికారాయంత్రాంగం పూర్తి సన్నద్ధం..
- మత్కెపల్లి క్రాస్ రోడ్ వద్ద సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాటు...
- భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్...

**చింతకాని ప్రభాత వార్త జూలై 06:** జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు మండల పరిధిలోని మత్కెపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షి ంచి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు అయన తెలిపారు ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారుసభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 31లోగా 25 శాతం ఫీజు తగ్గింపు సద్వినియోగం చేసుకోండి

**- ఎల్ఆర్ఎస్ 2020 స్కీం దరఖాస్తుదారులకు అవకాశం**

**మధిర జూలై 6 ప్రభాతవార్త :**



మధిర మునిసిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్ లో దరఖాస్తు చేసుకొని, ఇప్పటి వరకు ఫీస్ చెల్లించని దరఖాస్తు దారులు ప్రభుత్వం కల్పించిన 20 శాతం తగ్గింపున చదివిన చేసుకోవాలని కమిషనర్ కొంపల్లి శామ్యూల్ పాల్ టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ కోరారు. ఈ నెల జూలై 31 వరకు 25 శాతం తగ్గింపు ఫీస్ తో ఎల్ఆర్ఎస్ ఫీస్ చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకు 1426 మంది ఫీస్ చెల్లించగా 1160 మందికి ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ ఇవ్వటం జరిగిందనీ.మిగిలిన 266 మందికి సరైన ధృవ పత్రాలు లేనందున వారికి ధృవ పత్రాలు సమర్పించమని వారి సెల్ ఫోన్ కి సమాచారం పంపటం జరిగిందని తెలిపారు. సదరు లబ్ది దారులు ధృవ పత్రాలు అప్లోడ్ చేసినట్టయితే వారికి కూడా వెంటనే ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్ ఇవ్వబడతాయని టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ తెలిపారు.ఇప్పటి వరకు ఫీస్ చెల్లించని వారుకూడా 25 శాతం తగ్గింపు ఫీస్ తో ఈ నెల 31 వరకు చెల్లించి ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్స్ పొందవచ్చునని కోరారు.

# పిఆర్సిని వెంటనే వెంటనే ప్రకటించాలి..

**- జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి. రత్న కుమార్.**

**బోనకల్, ప్రభాతవార్త :** పి. ఆర్. టి యూ బొనకల్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పూర్వ అధ్యక్షులు శ్రీ ప్ర వేంకటేశ్వర రావు ముష్టి కుంట్ల లో ప్రారంభించినారు. మండలం ఉపాధ్యయుల సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు లో భాగంగా విచ్చేసి, శ్రీబీళీ ముష్టి కుంట్లా లో జిల్లా శిళిగిగీ పూర్వ అధ్యక్షులు ప్ర వేంకటేశ్వరరావు( బ్రా) గారు ప్రారంభించి, మాట్లాడుతూ విద్యా రంగం ఎన్నో సమస్యల వున్నాయి. ఆ సమస్య లు పరిష్క రించే భాద్యత మన ప్రజా ప్రభుత్వం పై వున్నది. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల పై ఎన్నో వరాల కురుపించి, అధికారంలో వచ్చి న తరువాత అన్ని మరచి, వేల కోట్ల రూపాయల బకాయి లు ఇవ్వకుండా ,2 సంవత్సరాలైనా పూర్తి చెల్లింపు చేయడం లేదు. శిళిది గడువు దాటి మూడెలైన ఆ ప్రకటన లేనే లేదు. ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు దిశిళీ రద్దు, పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఏకీ కృత రూల్స్ అమలు, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, డిమాండ్ చేసినారు. సమాజంలో ఉపాధ్యాయుల ను చిన్న చూపు చూపే విధంగా ఉపాధ్యాయులకు బడిలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అని ప్రకటించడం చాలా విడ్డూరంగా వుంది, దీనిని గరిహిస్తున్నం.కానీ మా దీర్ఘ కాలం పెండింగ్ లో వున్న ఆర్థిక సమస్యలు , పెండింగ్ దీతి లు, శిళిది ప్రకటించి ఆర్థిక స్వంత న చేకూర్చాలని, మేము దాచుకున్న మా బిశిసీ సొమ్ము, గిళీ బిలి సొమ్ము , రిటైర్ మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించాలని, పాఠశాలలో ఉపాధ్యయ ఖాళీ లు నింపాలని, బదిలీ లు వెంటనే చేపట్టాలని , అన్ని కార్పొరేట్ ఆసుపత్రులు లలో వెద్యం జబ్బు నయం అయ్యే వరకు ట్రస్టు ఖర్చు భరించాలని, వెంటనే ఆరోగ్య కార్డ్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే రామ్మోహన్రావు ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వర్లు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాస్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ రావు, మండలఉపాధ్యక్షులు వి. రవి కిరణ్ , మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సి రాణి, జ్యోతిర్మయి , సుభాని తదితరులు పాల్గొన్నారు.



# డీజీపీ సాబ్.. జర ఇదర్ దేఖో..!

**- పోలీస్ సంస్కరణలకు జిల్లాలో విఘాతం**

**- గాడి తప్పుతున్న లా అండ్ ఆర్డర్.. పెట్రేగిపోతున్న రౌడీయిజం**

**- సెటిల్మెంట్ ల అడ్డాలుగా ఠాణాలు**

**- గంజాయి, దొంగనోట్ల కేసుల్లో ఖాకీలు**

**- కమిషనరేట్లో పోలీస్ గస్తీకి సుస్తీ**

**- రాత్రి వేళల్లో కానరానికి పెట్రోలింగ్**

**- జిల్లాలో వరుస చోరీ ఘటనలు**

**- భూకబ్జాలు, డబుల్ రిజిస్ట్రేషన్ ల తో వికృత రూపం దాల్చిన ల్యాండ్ మాఫియా**

**- కాసులు కురిపించే కేసులకే ప్రాధాన్యత ఇస్తున్న కొందరు అధికారులు**

**- జిల్లాపై కొత్త పోలీస్ బాస్ “మార్క్“ చూపిస్తారా..?**

**ఖమ్మం క్రైమ్ , జులై 6 ప్రభాతవార్త(నల్లి శ్యామ్):**

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖలో డీజీపీ గా సివి ఆనంద్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. భాద్యతలు స్వీకరించిన వెంటనే ఆయన ఎన్నో నూతన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఆయన రాష్ట్ర పోలీస్ బాస్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పోలీస్ శాఖను పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు పునుకున్నట్లు తెలుస్తోంది.అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో పోలీస్ శాఖలో కొంగొత్త అంశాల కు అంకురార్పణ చేపట్టారు. ముఖ్యంగాఇక తెలంగాణా రాష్ట్రం లో ప్రెండ్లీ పోలీసింగ్ ఉండదు అంటూ సంచలన ప్రకటన చేసారు.ప్రజలకు పోలీసులపై ఉన్న పాతతరం భావాన్ని సమసిపోయేలా చెయ్యడమే కాక పోలీసులకు ప్రజలు జవాబుదారితనంగా ఉండాలనే విధంగా రూపకల్పన శ్రీకారం చుట్టారు . శాఖాపరంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రభుత్వానికి అనేక నివేదనలు చేపట్టి పోలీసుల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో పారదర్శకత పాటించేలా చర్యలు చేపడుతూ తెలంగాణలో డీజీపీ సీవీ ఆనంద్ ఆకస్మిక పర్యటనలతో పోలీస్ శాఖలో కిందస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంటే ఇటు పోలీసులు, అటు రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ సీవీ ఆనంద్ కు నీరాజనాలు పలుకుతున్నారు. అయితే జిల్లాలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి జిల్లాలో సమర్ధవంతమైన అధికారులు ఉన్నా కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహారశైలి జిల్లాలో పోలీస్ శాఖ ప్రతిష్టకు మాయని మచ్చ తెచ్చిపెడుతుంది.

### - గాడితప్పిన లా అండ్ ఆర్డర్..

ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడటంలో ప్రధానంగా అమలు కావల్సి న శాంతి భద్రతల పర్యవేక్షణ(లా అండ్ ఆర్డర్) జిల్లాల్లో గాడితప్పిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీస్ అధికారులు శాంతిభద్రతల పర్యవేక్షణలో మాత్రం సఫలీకృతం కాలేకపోతున్నారు. నడిరోడ్డుపై గ్యాంగ్వార్లు, ఫైనాన్స్, చిట్టీల పేరుతో మోసాలు, ల్యాండ్ మాఫియా ఆకృత్యాలు, అర్ధరాత్రి రోడ్లపై పోలీసుల ఎదుటే దాడులు చేసుకోవడం జిల్లాలో నిత్యకృత్యంగా మారింది. వీటికి అడ్డుకట్టవేయ్యాల్సి న అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తి నట్లు వ్యవహరించడం పలు ఆరోపణలకు తావిస్తోంది. ప్రధానంగా రౌడీయిజం మళ్ళీ వేళ్ళూనుకుంటుంది. ఏదైన ఘటన జరిగిన వెంటనే స్పందించాల్సి న అధి కారులు పరిస్థితులు చేయిదాటేంత వరకు పట్టిం చుకోకపోవడం కొన్ని రాజకీయ పార్టీల, ప్రజా ప్రతినిధుల కను సన్నల్లో జిల్లాలో పోలీసింగ్ నడుస్తోందని ప్రజలు భావిం చాల్సి న్న పరిస్థితులు ఇప్పుడు జిల్లాలో నెలకొని ఉన్నాయి.

### - సెటిల్మెంట్ల అడ్డాలుగా రాణాలు.. జిల్లాలో సెటిల్

మెంట్ల అడ్డాలుగా కొన్ని పోలీస్ స్టేషన్లు పేరుపొందాయి. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులనుంచి నిందితుల నుంచి ముక్కుపిండి వసూళ్ళు చేసే సంస్కృతి ఇప్పుడు జిల్లాలో చోటుచేసుకుంది. మాముళ్ళు వద్దని అవి వసూలు చేసే సిబ్బందిపై గతంలోనే రాష్ట్ర స్థాయి పోలీసు అధికారులు వేటు వేసి పారదర్శకంగా ఫిర్యాదులపై చట్టపరంగా న్యాయం చేయాలని ఆదేశాలు జారిచేసినా ఉమ్మడి జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన్లు సబ్ డివిజన్ కార్యాలయాల్లో సెటిల్మెంట్లు నిర్వహిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెలువెత్తు తున్నాయి.ముఖ్యంగా భూలావాదేవిల్లో ఇరువర్గాల నుంచి కొందరు స్టేషన్ అధికారులు, కొందరు సబ్ డివిజనల్ స్థాయి అధికారులు భారీ వాటాలు పుచ్చుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఖమ్మం పోలీస్ కమీషనరేట్లో, జిల్లా కేంద్రంలో ఉన్న కొన్ని ఠాణాల్లో అధికారులు సిబ్బందిని ఏర్పరుచుకొని వసూళ్ళపర్వం సాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.. అదే విధంగా బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళితే మాకేంటి అంటూ బేరాలు సాగించడంతో బాధితులు పోలీస్ స్టేషన్ వెళ్లాలంటేనే వెనుకడుగు వేస్తున్నారు.

### - జిల్లా లో వికృతరూపం దాల్సిన ల్యాండ్ మాఫీయా

చట్టాల్లోని లోసుగులను అడ్డుపెట్టుకొని ల్యాండ్ మాఫీయా జిల్లాలో వికృతరూపం దాల్చింది. ఎప్పుడో విక్రయించిన స్థలాలకు తాము ఇప్పుడు వారుసులం మంటూ తెరపైకి రావడం స్థానికంగా ఉన్న వారిని బెదిరింపులకు పాల్పడటం అనంతరం సెంటిల్ మెంట్లకు పాల్పడటం దీనికి ఖాకీలు వత్తాసుపలకటం చోటుచేసు కుంటుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతోపాటు ఖమ్మం కమీషనరేట్లో గత కొంతకాలంగా అక్రమార్కులకు ఖాకీలు కొమ్ముకాస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ అమాయకులను యదేచ్ఛగా మోసగిస్తుంటే.. మరికొందరు కేటుగాళ్లు అమాయకులను నమ్మించి నట్టేట ముంచుతున్నారు. ఇటీవల ఖమ్మం లో ఓ రిటైర్డ్ ఆర్మీ జవాన్ కు సంబంధించిన 477 చదరు గజాల స్థలాన్ని ఓ వ్యక్తి చెక్కులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు అవి బ్యాంకులో చెల్లకపోవడంతో అపార్ట్మెంట్ నిర్మాణంలో వాటా ఇస్తానంటూ అగ్రిమెంట్ చేసి నగదు చెల్లించకుండానే చెల్లించినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి కార్పొరేషన్ పరిధిలో నిబంధనలకు విరోధంగా జి ప్లస్ ఫైవ్ నిర్మాణంతోపాటు పైన పెంట్ హౌస్ నిర్మించి కొందరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి సొమ్ము చేసుకున్నాడు విషయం తెలిసిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ నిలదీయగా అతడిపై దాడికి పాల్పడి చంపుతామంటూ బెదిరింపులకు సైతం దిగాడు. కొందరు వ్యక్తులు అసలు భూములు లేకుండానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. వాటితో బ్యాంకు లోన్లు పొంది బ్యాంకులను మోసగించిన సంఘటనలు జిల్లాలో అనేకం వెలుగుచూస్తున్నాయి.ఈ వ్యవహారం లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాత్ర సైతం తేటతెల్లమైన విషయాలు బయటకు వచ్చిన సంఘటనలు జిల్లాలో వెలుగు చూసాయి. ఫ్రీ లాంచ్ ల పేరుతో కొందరు రియల్టర్లు ముందుగానే కస్టమర్ల నుంచి భారీగా వసూలు చేసి ఏళ్ళు గడుస్తున్న అపార్ట్మెంట్లు భవనాలు నిర్వహించకపోవడం తమ డబ్బులు తిరిగి ఇవ్వమని అడుగుతున్న వారిని ఇబ్బందులకు గురి చేయడం జిల్లాలో పరిపాటిగా మారింది ఈ వ్యవహారంలో పోలీసులను ఆశ్రయిస్తుంటే కొందరు ఇవి సివిల్ తగాదాలని, మరికొందరు పర్సంటేజీలను మాట్లాడుకుని వ్యవహారాలను చక్కదిద్దుతున్నారు. కొందరు అధికారులైతే కార్యాలయంలో భూ వివాదాలను పరిష్కరించేందుకు కొందరు సిబ్బందిని సైతం ఏర్పరచుకొని తమకు నచ్చితే పరిష్కరించడం లేదంటే సివిల్ తగాదాలు గా పరిగణించి కోర్టుకులకు వెళ్లండి అంటూ సలహాలిస్తున్నారు.



### - అక్రమాలతో శాఖకు మచ్చ తెచ్చి పెడుతున్న ఖాకీలు

క్రమశిక్షణ గల యూనిఫామ్ సర్వీస్ లో కొనసాగుతున్న కొందరు ఖాకీలు వారి చర్యలతో పోలీస్ శాఖకు మాయని మచ్చ తెచ్చి పెడుతున్నారు. ఇటీవల సత్తుపల్లి ప్రాంతంలో దొంగ నోట్ల ముఠా తో కుమ్మక్కై ఓ ఆర్ఎస్ఐ, కానిస్టేబుల్ ను సత్తుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. గతంలోనూ గంజాయి రవాణాలో ను కొందరు కానిస్టేబుల్ పట్టు పడడం చోటుచేసుకుంది. గతంలో ఏసీపీ స్థాయి అధికారి రౌడీషీటర్లతో సెటిల్మెంట్లు సాగించడం తన మాట వినని వారిని రౌడీషీటర్ ను వారి ఇంటికి పంపి దాడులు చేయించిన సంఘటనలు వెలుగు చూసాయి. అదే రౌడీషీటర్ ఏసిపి పై ఓ సెల్ఫీ వీడియో విడుదల చేసి సంచలనం రేకెత్తించాడు.అదేవిధంగా

ఖమ్మం టాస్క్ ఫోర్స్ విభాగానికి గతం లో ఇంచార్జిగా వ్యవహరించిన ఓ ఏసిపి ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతంలో ఓ వ్యాపారి వద్ద గుమస్తాగా పనిచేసే వ్యక్తిని తన వద్ద పనిచేసే ఇద్దరు సిబ్బందిని పంపించి అదుపులోకి తీసుకొని, టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తీసుకొచ్చి అతడి వద్ద నుంచి ఆరు లక్షలు అక్రమంగా గుంజుకున్నారు. దీంతో వ్యాపారి జరిగిన విషయాన్ని ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందిపై సస్పెన్షన్, అధికారిపై బదిలీ వేటు వేయడం అప్పట్లో జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించింది. జిల్లాలో అక్రమ ఫైనాన్స్ వ్యాపారంలోను కొందరు ఖాకీలు రెండు చేతుల సంపాదిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫైనాన్స్ కార్యాలయాలు ఏర్పాటు చేయడం భూములు స్థలాలు భవనాలు తాకట్టులు పెట్టుకుంటూ అధిక వడ్డీలకు ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు కొందరు పోలీసులు. అదేవిధంగా రియల్ ఎస్టేట్ లోనూ జిల్లా పోలీసులు కొందరు భారీగానే వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు రియల్ ఎస్టేట్ వెంచర్లతో బంధువులు, స్నేహితుల పేర్లతో వెంచర్లు వేయడం ప్లాట్లు విక్రయాలు చేయడం ఇటీవల కాలంలో చోటు చేసుకుంటుంది నగర శివారులలో కొందరు అధికారులకు విలువైన భూములు వెంచర్ల లో వాటాలు సైతం ఉన్నట్లు పోలీస్ శాఖలో చర్చ సాగుతోంది.

### - జిల్లాలో పోలీస్ గస్తీకి సుస్తీ..

జిల్లాలో పోలీస్ గస్తీకి సుస్తీ చేసిందా.. నిరంతరం పెట్రోలింగ్ తనిఖీలు చేయాల్సి న పోలీసులు ఆ మాటే మర్చిపోయారు అనే విమర్శలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. రాత్రిపూట నిరంతర గస్తీతో అప్రమత్తంగా వ్యవహరించాల్సి న సిబ్బంది కొన్ని ప్రదేశాలకు వెళ్లడమే మానేశారని స్థానికంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు గత కొంతకాలంగా జిల్లాలో వరుస దొంగతనాలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రధాన రహదారుల్లో ఉన్న షాపుల్లోనే దోపిడీలు చోటుచేసుకుంటున్నాయి. తాళం వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్ చేస్తున్న పాతనే రస్తులు ఇతర ప్రాంతాల నుంచి ఖమ్మం వచ్చి ఇక్కడ తమ చేతివాటం చూపిస్తూ ఎంచక్కా చోరీలకు పాల్పడి చెక్కేస్తుండడం.. వారిని పట్టుకునేందుకు పోలీసులు వ్యయ ప్రయాసలకు ఒరుస్తున్నారు. ఖమ్మం నగర శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి దాటినా బెల్ట్ షాపుల్లో యదేచ్ఛగా మద్యం విక్రయాలు చోటు చేసుకుంటున్నా, మద్యం మత్తులో ఘర్షణలు జరుగుతున్నా పెట్రోలింగ్ పోలీసులు అటువైపు కన్నెత్తి చూడరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులకు సమాచారం అందినా తమను పట్టించుకున్న పాపాన పోలేదని కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### - ఖమ్మంలో పేట్రేగి పోతున్న రౌడీ షీటర్లు

ఖమ్మం జిల్లాలో మరో ప్రధాన సమస్యగా రౌడీయిజం చాప కింద నీరులా పాకుతుంది. సెటిల్మెంట్ దంతాలు భూ కబ్జాలకు ఇప్పుడు రౌడీ షీటర్లు అండదండలు కోరుకుంటున్నారు కొందరు అక్రమార్కులు. సోషల్ మీడియా వేదికగా బర్త్ డే లతో కొందరు రౌడీషీటర్లు తమ ప్రాబల్యాన్ని చాటుకుంటున్నారు. రౌడీయిజం అంటే హీరోయిజంగా కొందరు అమాయక మైనర్ పిల్లలను ఆకర్షిస్తున్నారు మరికొందరు పిల్ల రౌడీ షీటర్లు. ఇరు వర్గాలకు సంబంధించిన ఆస్తి వివాదాల్లో కొందరు రౌడీషీటర్లు తల దూర్చి ఏకంగా రోడ్డుపై తమ బలాబలాలను ప్రదర్శిస్తూ పోలీసుల పైనే ఎదురు తిరుగుతూ ఖమ్మంలో శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగించిన ఘటన చోటు చేసుకుంది. ఏకంగా అధికార పార్టీ అండ ఉందని కొందరు రౌడీషీటర్లు పోలీసులకే సవాల్ విసురుతుండడం చూస్తుంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### - ట్రాఫిక్ క్రమబద్దీకరణ ఊసేఎత్తని అధికారులు:

రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో ట్రాఫిక్ నిరంతర సమస్యగా మారింది. ట్రాఫిక్ క్రమబ ద్దీకరణకు చర్యలు చేపట్టని అధికారులు కేవలం వాహన దారులకు చలనాలు విధించడమే లక్ష్యంగా జిల్లాలో పనిచేసు న్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఇతర శాఖల సమన్వయంతో పనిచేస్తూ ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాల్సి న అధికారులు మాత్రం ఖమ్మం నగరం, ఇతర పట్టణాల్లో పుట్ పాత్ అక్రమణ, సెల్లార్ల తొలగింపు, తోపుడు బండ్లను నిరోధించటం వంటి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజలను మాత్రం ట్రాఫిక్ ఇబ్బందులకు గురైయ్యేలా చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు సైతం స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నగరంలో కొన్ని షాపింగ్ మాల్స్, ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్పటలళ్ళ వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దు ఏర్పడుతుంది. అక్కడ సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ క్లియరెన్స్ చేస్తున్న సిబ్బంది నగరంలోని రద్దీ ప్రాంతాలు, కూడళ్లలో మాత్రం నిమ్మకు నీరు వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ప ప్రైవేట్ కళాశాలలు వదిలినప్పుడు ప్రధాన వైరా రోడ్డు బైపాస్ రోడ్ లో ఉన్న ప్రాంతాల్లో గంటలకొద్దీ ట్రాఫిక్ జాములు ఏర్పడినా, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అటువైపు మాత్రం ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు కన్నెత్తి చూడరని నగర ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది.

### - జిల్లాపై నూతన పోలీస్ బాస్ “మార్క్” చూపిస్తారా

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ శాంతిభద్రతల పర్యవేక్షణలో తనకంటూ ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకున్నారు. పోలీస్ శాఖలో ఎన్నో నూతన మార్పులకు శ్రీకారం చుట్టడం తోపాటు జిల్లాలో గాడి తప్పిన పోలీసు పాలన పై దృష్టి సారించి తన మార్క్ చూపిస్తారా.?అని జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు

# ఉద్యోగ పెన్షనర్ల హెల్త్ కార్డులు 15లోగా ఇవ్వాలి

**- రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం**

**- రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వజ్జా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం.సుబ్బయ్య, తాళ్లూరి వేణు పెన్షనర్లకు పిలుపు**




**ఖమ్మం అర్బన్,జూలై6(ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం జూలై 15 నాటికి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని లేనిచో ఖమ్మం జిల్లా నుండి పెన్షనర్లు ఆందోళనకు సిద్ధం గా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు వజ్జా శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు పెన్షనర్లకు పిలుపు నిచ్చారు. పి ఆర్ సి ప్రయోజనాలు ఇవ్వకుండా డీఎలు ప్రకటించకుండా హెల్త్ స్కీమ్ ఉత్తర్వులు విడుదల చేయకుండానే ఉద్యోగ పెన్షనర్ల వేతనాల నుండి కొంత మొత్తాన్ని మినహాయించటం దేశ చరిత్రలో ఎక్కడా లేదని వారన్నారు. ఒకవైపు పెన్షనర్లు ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటూ ప్రకటనలతో కాలయాపన చేయడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. 2024 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన వేలాదిమంది పెన్షనర్లకు నేటి వరకు పూర్తి ప్రయోజనాలు చెల్లించలేదని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా అమలు చేసే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతినెలా ఇచ్చే 2000 కోట్లు సరిపోవటం లేదని ప్రతినెల వందలాదిమంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారని వారందరి ప్రయోజనాలు పూర్తిగా చెల్లించబడాలంటే నెలకు కనీసం 500 కోట్లు విడుదల చేస్తేనే కొంతకాలం వరకు పూర్తి చెల్లింపులు జరుగుతాయని వాస్తవ స్థితిని రాష్ట్ర ప్రభుత్వం గమనించి పెన్షనర్ల ఆందోళనకు ముందే బకాయిలు విడుదల చేసి పి ఆర్ సి ని ప్రకటించి హెల్త్ కార్డుల జీవోను అమలు చేసి హాస్పిటల్స్ లిస్టు వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రరావు దుర్గాదేవి సుగుణ రాజేంద్రన్ టీ జనార్దన్ ఆర్ వెంకటనారాయణ బసవరాజు ఉపేందర్ రావు కాజా మొయినుద్దీన్ జానయ్య ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు దొడ్డ రమేష్ యు వెంకటేశ్వర్లు జి ఆదినారాయణ పి నాగేశ్వరరావు గురవయ్య బాబు సత్యనారాయణ గోవింద శంకర్రావు తోపాటు నగర శాఖ నాయకులు పెన్షనర్లు హాజరైనారు అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసి సంఘంలో చేరిన సభ్యులను ఘనంగా సన్మానించారు .




# లైసెన్స్ సర్వేలకు 30 వేల వేతనం ఇవ్వాలి

**- ఉద్యోగ భద్రత కల్పించాలి**

**- తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ధర్నా**

**- గ్రీవెన్స్ డేలో కలెక్టర్కు వినతి**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూలై 6:**

లైసెన్స్డ్ సర్వేయర్లకు ఉద్యోగ భద్రత కల్పించి నెలకు రూపాయలు 30 వేల వేతనం ఇవ్వాలని తెలంగాణ రెవెన్యూ లైసెన్స్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ గూగుల్ శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం తమను కాంట్రాక్టు బేసిక్ తో తీసుకొని న్యాయం చేయాలని కోరారు. ఒక ఎకరం సర్వే చేయడానికి ఇచ్చే 50 రూపాయలు ఎటూ సరిపోవని, ప్రయాణ ఖర్చులకు కూడా చాలటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు శిక్షణ ఇచ్చి వదిలేసారని, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆరోపించారు. నాగర్ కర్నూలు జిల్లాలో ఉద్యోగం లేదనే మనస్థాపంతో మృతి చెందిన బంగారయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు ప్రభుత్వ వెంటనే గులరా ఆలోచించి తమకు ఉద్యోగాలు కల్పించాలని, నెలకు 30,000 వేతనం ఇవ్వాలి డిమాండ్ చేశారు. అనంతరం గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, కోశాధికారి దామాల మణి, జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ కారంపూడి, కార్యదర్శులు షేక్ సలీం, తోట సాయి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నందిగాం సందీప్, వేల్పుల భవాని తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి..

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్**

**- జూన్ నెలలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ప్రభాతవార్త ఖమ్మం కలెక్టరేట్ జూలై 6:**

ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడినదని, బాధ్యతతో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు.సోమవారం ఖమ్మం కలెక్టరేట్లో జూన్ 30 నాటికి పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, బి శ్రీనివాస్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెనుబల్లి లో ప్రిన్సిపల్ గా పని చేసిన సయ్యద్ యూసఫ్, రెవెన్యూ శాఖలో తాసిల్దారుగా పనిచేసిన ఎస్వీ నారాయణమూర్తి, హౌసింగ్ శాఖలో డిప్యూటీ ఎగ్జిట్ ఇంజనీరు గా పనిచేసిన పి .సాయిరాం రెడ్డి, పశుసంవర్ధక శాఖ పరిధిలో మధిర ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెంట్ గా పనిచేసిన ఎస్ చంద్ర భగిరధి దేవి, రెవెన్యూ శాఖలో గిద్దాపరిగా పనిచేసిన అల్లం రవికుమార్, విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసి షేక్ మీద, ఇంటర్మీడియట్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేసిన ఆయుర్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో రికార్డు సభ్యుల పని చేసిన కే వెంకన్న, గిరిజన సంక్షేమ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన షేక్ హసన్ భాష, ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన తేజావత్ పెంటయ్య, జిల్లా ఉపాధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసిన ఎం సిద్దిక్ పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యత తో కూడుకున్నదని ఉద్యోగ జీవితంలో అంకిత భావంతో సేవలందించిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రజాసేవలో నిర్విరామంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగి గా బాధ్యత తో ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి

**- కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి**

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన**

**ప్రభాతవార్త కలెక్టరేట్ జూలై 6:**




పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ఏ ఐ టి సి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనను ఉద్దేశించి ఏనుగు గాంధీ మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి మొదలైన ఇంధన ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో ఆటో కార్మికులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి 12,000 ఆటో కార్మికుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ హామీని అమలు చేయకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్పోరేట్, ఆన్లైన్ సర్వీసులు రద్దు చేయడంతో పాటు ఆటో కార్మికులకు ఉచిత ప్రమాద బీమాను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు జాకీర్, ఏఐటీయూసీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడిగా పేరాల నరేంద్రనాథ్, కార్యదర్శిగా ఏర్పుల సుధాకర్



**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూలై 06:**

తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది వివిధ శాఖల సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి ఉద్యోగుల హక్కుల కోసం చేసిన సేవలు, ఉద్యమ అనుభవం, నాయకత్వం సామర్థ్యం మరియు చురుకుదనాన్ని పరిగణలోకి తీసుకొని నూతన కమిటీని నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఖమ్మం జిల్లా ఇన్చార్జి భువనగిరి రవికిరణ్ ఒక ప్రకటన తెలియజేశారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా పేరాల నరేంద్రనాథ్ (ఇరిగేషన్ డిపార్ట్మెంట్), ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల సుధాకర్ (వెటర్నరీ డిపార్ట్మెంట్), కోశాధికారిగా ఎం నాగేంద్ర ప్రసాద్ (మెడికల్ కాలేజీ) లను నియమించారు. వారం రోజులలో పూర్తి జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు ఇంకా పేర్లు పంపని శాఖల ప్రతినిధులు తమ వివరాలను పంపించి జిల్లా కమిటీల అవకాశం పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కమిటీ మూడు నెలల పాటు కొనసాగుతుందని, అనంతరం సభ్యుల పనితీరు, సేవలు ఉద్యమంలో చురుకుదనం ఆధారంగా అవసరమైతే మార్పులు చేర్పులు చేపడుతామని తెలియజేశారు. ఈ కమిటీని ఆమోదించిన రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య రాష్ట్ర జేఏసీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన జిల్లా కమిటీకి అభినందనలు తెలియజేశారు.

# ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06:**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యుమరేషన్ ఫాం ల పంపిణీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ, డిజిటలైజేషన్ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడువులోగా ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ వివరాలు సమీక్షి ంచారు. బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫాం లు అందివ్వాలని అన్నారు. బిఎల్ఓ లు మాత్రమే ఫాంలు పంపిణీ చేయాలని, బిఎల్ఏ లు గానీ, ఇతర రాజకీయ పార్టీల వారికి గానీ ఎన్యుమరేషన్ ఫాం లు పంపిణీ చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి అవసరమైతే అదనపు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎప్పటికప్పుడు వివిధ మీడియా మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. పినపాక



నియోజకవర్గం మణుగూరు తాసిల్దార్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ వీసీలో పినపాక నియోజకవర్గం ఈఆర్ఓ, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వీసీలో భాగంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ ప్రక్రియ 90 శాతం పూర్తయిందన్నారు. అన్ని నియమాలు పాటిస్తూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని, డిజిటల్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని, ఎప్పటికప్పుడు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, అనూష, రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యం

**- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతంగా పోలీసు సేవలు**

**- నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**

**- మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్**





**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06:**

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యమని, సింగరేణి సంస్థ సహకారంతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం పూర్తయిందని, ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం జరిగిందని, ప్రజల ప్రాణాలు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. ఆయన మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు .రాష్ట్రంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతూ సమర్థవంతంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించగలుగుతున్నామని తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తు, సీసీటీవీ నిఘా, సైబర్ నేరాల విచారణ వంటి అంశాల్లో సాంకేతికత కీలక పాత్రపోషిస్తోందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా సమాజాన్ని వినాశన దిశగా నడిపిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలను ఈ ప్రమాదం నుంచి కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈగల్ వంటి ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ రహదారి ప్రమాదాల నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేసే ముఠాలను తీవ్రవాదుల మాదిరిగానే పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. తొ లుత డీజీపీ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో కలిసి పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజలకు స్నేహపూర్వక, పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మణుగూరు డీ ఎస్పీ వి. రవీంద్రారెడ్డి, మణుగూరు ఏరియా జీ ఎం దుర్గం రామచందర్, ఏజీఎం (పర్సనల్ ) ఎస్ రమేష్, సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై భారీ గుంతలు.

**- స్పందించని సంబంధిత శాఖల అధికారులు**

**- పంచాయతీ నిధులు వెచ్చించి సమస్య పరిష్కరించిన సర్పంచ్ మర్రి సంధ్య**





**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 06:**

మొండికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగూడెం నుండి మణుగూరు వెళ్ళు ప్రధానమైన ఆర్ అండ్ బీ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారి మరింత దెబ్బతిని, సమస్య తీవ్రమై ప్రతి రోజు ప్రమాదాలకు నిలయంగా మారటంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య ఈ సమస్యను పలుమార్లు సంబంధిత ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో, సమస్య తీవ్రతను గమనించి తన గ్రామ పంచాయతీ నిధులను వెచ్చించి రహదారిపై ఉన్న పెద్ద గుంతలను స్టోన్ డస్ట్ ను తెప్పించి ప్రమాదాలు జరగకుండా, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా పుడ్పించారు. ఈ చర్యతో వాహనదారులు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకొని, సకాలంలో స్పందించి ప్రజల సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కు వాహనదారులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

**- సంత ప్రాంగణంలో కూడా.....**

మొండికుంట గ్రామపంచాయతీలో ప్రతి శనివారం రామాలయం వీధిలో నిర్వహించే సంత ప్రాంగణంలో కూడా రోడ్డు కు ఇరుప్రక్కల బురదమయం కాకుండా స్టోన్ డస్ట్ నింపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివారెడ్డి, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు సింగరేణి అధికారులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 6:**



కోల్ ఇండియా తరహాలోనే సింగరేణి అధికారులకు కూడా పే అప్‌గ్రేడేషన్ తక్షణమే వర్తింపజేయాలని, అలాగే గత రెండేళ్ల పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడు తూడిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు. కోల్ ఇండియాలో ఈ ప్రయోజనాలు ఇప్పటికే అందుతున్నప్పటికీ, సింగరేణి యాజమాన్యం నిరక్ష ్యం వహించడంపై అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకపోవడం వల్లనే తాము ఆందోళనల బాట పట్టాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ పరిస్థితి సంస్థ అభివృద్ధిపై, పారిశ్రామిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదముందని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే జోక్యం చేసుకుని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎనిమిదవ రోజు దీక్షలో అధికారులు మల్లయ్య, వివేకానంద, విజయ్ పాల్, నరేష్, చంద్రకిరణ్, భాస్కర్ తదితరులు కూర్చోగా.. మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, పర్సనల్, మెడికల్ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు.

# క్యాడర్ స్కీం ప్రకారం మైనింగ్ స్టాఫ్‌కు ప్రమోషన్లు కల్పించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 06:క్యాడర్ స్కీం ప్రకారం అర్హులైన మైనింగ్ స్టాఫ్‌కు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) డిమాండ్ చేస్తూ సోమవారం మణుగూరు ఏరియా ఏజీఎం (పర్సనల్) సలగల రమేష్‌కు సంఘం అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు ఆధ్వర్యంలో మైనింగ్ స్టాఫ్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ.. సింగరేణిలో 201617 బ్యాచ్‌కు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్ (వీబీలీ)లు మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసుకుని ఓవర్మెన్ బి గ్రేడ్ ప్రమోషన్‌కు అర్హులైనప్పటికీ, యాజమాన్యం వేకెన్సీలు లేవంటూ గత మూడేళ్లుగా ప్రమోషన్లను నిలిపివేసిందని మండిపడ్డారు. మరోవైపు వారితోనే ఓవర్మెన్ విధులు నిర్వర్తింపజేస్తూ కృత్రిమంగా ఖాళీలు లేనట్టు చూపిస్తోందని, ఇది ఉద్యోగుల న్యాయమైన హక్కులకు విరుద్ధమని అన్నారు. క్యాడర్ స్కీం ప్రకారం అర్హులైన సీనియర్ మైనింగ్ సర్దార్లందరికీ ఓవర్మెన్ ప్రమోషన్ ఇవ్వాలని, ప్రమోషన్ ఇచ్చేంతవరకు వారితో ఓవర్మెన్ విధులు చేయించరాదని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈ నెల 22 మొదటి షిఫ్ట్ నుండి సీనియర్ మైనింగ్ సర్దార్లంతా కేవలం మైనింగ్ సర్దార్ విధులు మాత్రమే నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫీస్ బేరర్లు ఆధర్ల సురేందర్, ఆవుల నాగరాజు, మైనింగ్ స్టాఫ్ ప్రతినిధులు గుర్రం సుదీప్, అభిలాష్, దౌలత్ అలీ, గౌతం, షఫీ అక్రమ్, వినయ్, భాస్కర్, రాజ్‌కుమార్, శివప్రసాద్, శివ, ప్రేమ్ కుమార్, దారా సూర్య తదితరులు పాల్గొన్నారు.



# సీత్ల పండుగ బంజారా అస్తిత్వానికి ప్రతీక

- పంటలు, పశుసంపద, పిల్లల ఆరోగ్యానికి ప్రతీకగా సీత్ల మాత ఆరాధన
- సంస్కృతి, భాషను భావితరాలకు అందించడం ప్రతి లంబాడీ కుటుంబ బాధ్యత

ఇల్లందు, జూలై 6 (ప్రభాతవార్త):

బంజారా (లంబాడీ) సమాజంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటైన సీత్ల పండుగ కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదని, అది బంజారా జాతి అస్తిత్వాన్ని, ప్రకృతితో వారి అనుబంధాన్ని, ప్రజారోగ్యాన్ని, పశుసంపదను, వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే మహోన్నత సంప్రదాయమని చెప్పొచ్చు.

**- సీత్ల పండుగ విశిష్టత**

ఈ పండుగ వెనుక ఉన్న చారిత్రక, సామాజిక, ఆరోగ్యపరమైన విలువలు. పంటలు సమృద్ధిగా పండాలని, పశువులు ఆరోగ్యంగా ఉండాలని, పిల్లలు సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షి స్తూ సీత్ల మాతను ఆరాధించడం బంజారా సంప్రదాయంలో కీలక భాగంగా బంజారాలు భావిస్తారు.

**- పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం**

గ్రామాలు, తండాలు పరిశుభ్రంగా ఉండడం, అంటువ్యాధులు దూరంగా ఉండడం, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం వంటి సందేశాలను సీత్ల పండుగ సమాజానికి అందిస్తుంది. పశుపోషణ, వ్యవసాయం బంజారా జీవన విధానానికి మూలస్తంభాలుగా, పశువులను కుటుంబ సభ్యులుగా భావించే సంస్కృతి ఈ పండుగలో ప్రతిఫలిస్తుంది.

**- పిల్లలకు సంస్కృతి పరిచయం అవసరం**

ఆధునిక కాలంలో పిల్లలు తమ మూలాలను మరచిపోకుండా ఉండాలంటే సీత్ల వంటి సంప్రదాయ పండుగల్లో వారిని భాగస్వాములను చేసి. పిల్లలకు విద్యతో పాటు తమ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ప్రతి కుటుంబ బాధ్యత.

చిన్నపిల్లల ఆరోగ్యానికి పరిశుభ్రమైన పరిసరాలు, స్వచ్ఛమైన తాగునీరు, పోషకాహారం, టీకాలు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలు అత్యంత అవసరమని , సీత్ల పండుగ ఈ విలువలను గుర్తు చేస్తూ ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

**- భాషే అస్తిత్వానికి మూలం**

లంబాడీ భాషను పరిరక్షి ంచుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, పిల్లలు తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు తమ మాతృభాష అయిన లంబాడీని కూడా నేర్చుకోవాలని పలువురు కులపెద్దలు సూచించారు. భాషను కాపాడితేనే చరిత్ర, సంస్కృతి, అస్తిత్వం నిలుస్తాయని అన్నారు.



**- రైతు జీవన విధానానికి ప్రతీక**

సీత్ల పండుగ ప్రకృతితో ముడిపడిన రైతు జీవితానికి ప్రతీక అని పేర్కొంటూ, వర్షాలు, పంటలు, పశుసంపద కోసం చేసే ప్రార్థనలు ప్రకృతిపై ఆధారపడిన జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని చెప్పారు.

**- యువతకు ప్రత్యేక పిలుపు**

లంబాడీ యువత సీత్ల పండుగను కేవలం ఆచారంగా కాకుండా తమ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే అవకాశంగా భావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి తండాలో మొక్కలు నాటడం, చెరువులను పరిరక్షి ంచడం, పశుసంపదను సంరక్షి ంచడం, పిల్లలకు విద్యతో పాటు సంస్కృతిని కూడా నేర్పించాలని కోరారు. సీత్ల పండుగ బంజారా సమాజానికి కేవలం భక్తి ఉత్సవం మాత్రమే కాకుండా, ప్రకృతిని గౌరవించే సంస్కృతి, రైతు జీవితానికి అండగా నిలిచే విశ్వాసం, పశుసంపద సంరక్షణ, పిల్లల ఆరోగ్య పరిరక్షణ, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**- వైద్య సేవతో పాటు సంస్కృతి పరిరక్షణకు కృషి**

**- ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి. మోతిలాల్ నాయక్**



వైద్య సేవలతో పాటు బంజారా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారు. లంబాడీ భాష, ఆచారాలు, పండుగల విశిష్టతను యువతకు చేరవేయాల్సి న అవసరాన్ని ఆయన తరచూ ప్రస్తావిస్తూ, సమాజంలో ఆరోగ్య చైతన్యంతో పాటు సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# హరితహారంలో ఆశ్రమ పాఠశాలలో మొక్కల నాటిన ప్రధానోపాధ్యాయుడు

- విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించిన ప్రధానోపాధ్యాయులు

ఇల్లందు, జూలై 6 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో భాగంగా చెన్నంగులగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. నామ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణ, పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించడం, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంచే లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమంలో క్రోటన్, పూల మొక్కలు, వివిధ రకాల అలంకార మొక్కలను నాటారు.ఈ



సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. నామ నాయక్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షి ంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలను పరిరక్షి ంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చుని, పచ్చని పాఠశాల – పచ్చని తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం పాఠశాల ఆవరణకు మరింత పచ్చదనాన్ని తీసుకురావడంతో పాటు, విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# జూలై 10 విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

ఇల్లందు, జూలై 6, ప్రభాతవార్త:

జూలై 10న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా నాయకులు గంగాధర్, గణేష్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అధ్యాపకుల ఖాళీ పోస్టులు భర్తీ కాకపోవడం, మౌలిక వసతుల కొరత, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం, హాస్టళ్ల సమస్యలు కొనసాగుతుండటంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫాం, షూస్, టై, బెల్ట్ తదితర వస్తువులను బలవంతంగా కొనుగోలు చేయిస్తూ విద్యను వ్యాపారంగా మార్చేశాయని ఆరోపించారు.



## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# 108 వాహన సేవలను సద్వినియోగపరచుకోండి

గుండాల, జూలై 6 ప్రభాతవార్త :

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి సోమవారం ఏఎన్‌సీ పరీక్షల నిమిత్తం శెట్టిపల్లి సబ్ సెంటర్ చెందిన గర్భిణీ స్త్రీలను పరీక్షల అనంతరం భద్రాద్రి జిల్లా 108 కోఆర్డినేటర్ సతీష్ సూచన మేరకు వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలోగుండాల 108 సిబ్బంది అవగాహన కల్పించారు. గర్భిణీగా నమోదు చేయించుకున్న కాడినుంచి వైద్య సేవల నిమిత్తం జీవీకే ఈఎంఆర్ఐ ద్వారా సేవలందిస్తున్న 108 మరియు ప్రత్యేకంగా గర్భిణీలకు సేవలందిస్తున్న 102 లను వినియో సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. నెల నెల చెకప్ లు నిమిత్తం 102 ద్వారా వచ్చి పరీక్ష చేయించుకొని మరల ఇంటి వద్ద వస్తుందని అలాగే స్కానింగ్ నిమిత్తం ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్లి పరీక్షలు చేయించి మళ్ల ఇంటి వద్ద దింపుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎటువంటి అత్యవసర సమయంలోనైనా 108కి కాల్ చేయాలని ఇది పూర్తిగా ఉచితంగా సేవ అందిస్తామని తెలిపారు.

**కింది అత్యవసర పరిస్థితుల్లో ఎప్పుడైనా 108 కి కాల్ చేయవచ్చు:**

**రోడ్డు ప్రమాదాలు:** ఏదైనా వాహన ప్రమాదాలు జరిగి తీవ్రంగా గాయపడినప్పుడు.

**గర్భిణీ స్త్రీలకు:** ప్రసవ వేదన వచ్చినప్పుడు, గర్భిణీలకు ఇతర అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు.

**గుండెపోటు తదితర పక్షవాతం:** హఠాత్తుగా ఛాతీ నొప్పులు రావడం, శ్వాస తీసుకోవడం ఇబ్బంది కావడం, లేదా పక్షవాతం లక్షణాలు కనిపించినప్పుడు.

**విషప్రయోగాలు / పాము కాట్లు:** పురుగుల మందు తాగినప్పుడు, ఆహారం విషపూరితమైనప్పుడు లేదా పాము/తేలు కుట్టినప్పుడు.

**తీవ్రమైన గాయాలు/దాడులు:** ఎత్తు నుండి పడటం, కాలిన గాయాలు, ఘర్షణల్లో తీవ్రంగా గాయపడటం.

**విపత్తులు:** వరదలు, అగ్నిప్రమాదాలు, భవనాలు కూలిపోవడం వంటి సమయాల్లో.108 అంబులెన్స్‌లో ఉండే సదుపాయాలు

108 అంబులెన్స్ కేవలం రవాణా వాహనం కాదు, అది ఒక "నడిచే చిన్న ఆసుపత్రి". ఇందులో కింది సదుపాయాలు ఉంటాయి:

**అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ ( ఏ ఎల్ ఎస్ ) బేసిక్ లైఫ్ సపోర్ట్ ( బి ఎల్ ఎస్ ):** ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్ (గుండె కొట్టుకోవడానికి వాడే పరికరం) వంటివి ఉంటాయి.

**అత్యవసర మందులు:** ప్రాణ రక్షణకు అవసరమైన ఇంజెక్షన్లు, గ్లూకోజ్, ఐవి ఫ్లూయిడ్స్, కట్టుకట్టే సామాగ్రి అందుబాటులో ఉంటాయి.

**శిక్షణ పొందిన సిబ్బంది:** అంబులెన్స్‌లో డ్రైవర్ (పైలట్) తో పాటు ఒక శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ( ఈఎంటి ) ఉంటారు. వీరు ఆసుపత్రికి చేరేలోపే రోగికి అవసరమైన ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలు కాపాడతారు.

ప్రజలు గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయాలు

**ఇది పూర్తిగా ఉచితం:** 108 సేవ కోసం రూపాయి కూడా చెల్లించాల్సి న అవసరం లేదు (మొబైల్ బ్యాలెన్స్ లేకపోయినా కాల్ వెళ్తుంది).

**సరిగ్గా లోకేషన్ చెప్పండి:** గ్రామం పేరు, మండలం, జిల్లా మరియు ల్యాండ్‌మార్క్ (దగ్గరలో ఉన్న గుడి, బడి లేదా పెట్రోల్ బంక్ వంటివి) స్పష్టంగా చెప్పాలి.

**ఫోన్ కట్ చేయకండి:** అంబులెన్స్ వచ్చేంతవరకు వీలైతే మీ ఫోన్ లైన్ ఖాళీగా ఉంచుకోండి, ఎందుకంటే లోకేషన్ కోసం వారు మళ్లీ కాల్ చేయవచ్చు.

**సహకరించండి:** రోడ్డుపై 108 అంబులెన్స్ సైరన్ వినపడగానే ఇతర వాహనదారులు వెంటనే దానికి దారి ఇవ్వడం మన బాధ్యత.ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎస్ రాజు , 108సిబ్బంది ప్రవీణ్, సాయి, విజయ, ప్రేమలత,102 విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## వార్త ప్రభావం

### కలవర్టు ఏర్పాటుపై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

**కారేపల్లి జులై 6 ప్రభాతవార్త**

చెన్నగలగడ్డ మాదారం చెరువు కాలువ కల్వర్టు ఏర్పాటు చేయాలని శీర్షికతో జూన్ 12వ తేదీన వార్త కథనానికి స్పందించి ఇరిగేషన్ ఏఈ నగేష్ సిబ్బంది సోమవారం కాలవ ప్రాంతాన్ని పరిశీలించారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులతో కలవర్టు ఏర్పాటయ్యేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వివరాల్లోకెళ్తేసింగరేణి మండలం మాదారం పెద్ద చెరువుకు



వరద నీరు సరఫరా జరిగే కాలవ తో గత రెండు సంవత్సరాలుగా రైతులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాలవపై వరద నీరు పొంగి పోకుండా కల్వర్టు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రధానంగా కాలవపై కల్వర్టు లేకపోవడంతో వరద నీరు రహదారిని దాటి రైతుల పొలాల మీదుగా ప్రవహిస్తూ పంటలకు నష్టం కలిగిస్తుందని దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా సాగు పనులు కూడా ఇబ్బందికరంగా మారుతున్నాయని రైతులు అంటున్నారు. ఈ సమస్యపై గతంలో 0807 2025న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకొని స్పందించాలని, ప్రస్తుత సంవత్సరంలోనే కాలవకు మోరి నిర్మించి వరద నీరు రహదారిపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మోరి నిర్మాణం జరిగితే పొలాలకు నష్టం తగ్గడంతో పాటు రహదారి రాకపోకలు కూడా సులభతరం అవుతాయని రైతులు పేర్కొన్నారు. రైతుల కష్టాలను గుర్తించి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలవకు కల్వర్టు నిర్మాణ పనులను చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు

## కరెంటు కోతల నుండి నివారించాలి

### ప్రజావాణిలో సీపీఐ(ఎం) వినతి

**కారేపల్లి జులై 6 ప్రభాతవార్త**

సింగరేణి మండలం లో అప్రకటిత కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దానిని నివారించాలని సీపీఐ(ఎం) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులకు కొండబోయిన నాగేశ్వరరావు, కే నరేంద్ర మాట్లాడుతూ అసలే అనావృష్టి తో రైతన్నలు విత్తనం వేసి వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారని, వర్షాలు రాకపోవడంతో పంటను రక్షి ంచుకొనుటకు మోటర్లు వేసుకుందామంటే కరెంటు లేని దుస్థితి నెలకొంటున్నదన్నారు. ఎండాకాలం వెళ్లినా, ప్రస్తుత వర్షాకాలం లోకూడా తీవ్ర ఉక్కపోత దాని నుండి సేదతీరుదామని ఇంటి తలుపులు తీస్తే దోమల బెడద, కోతుల మందతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం 24 గంటలు నిరంతరాయ కరెంటు అంటూ అప్రకటిత విద్యుత్ కోతలతో అవస్థలకు గురి చేస్తుందని విమర్శించారు. ఉరిమినా, మెరుపు మెరిసినా, గాలి వీచినా, చినుకు పడినా కరెంట్ కోత అన్న చందంగా ఉందన్నారు. గంటల తరబడి విద్యుత్ పోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మండలంలో లైన్మెన్ పోస్టులు ఖాళీగా ఉండడం, ఫోర్ మెన్ వయోభారంతో ఇబ్బందులు పడటం సింగరేణి మండలానికి ఆశనిపాతంగా ఉందని అధికారులు వెంటనే స్పందించి కరెంటు కోతల నుంచి ప్రజలను రక్షి ంచాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించిన వారిలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మాజీ సర్పంచ్ బానోత్ బన్సీ లాల్, నాయకులు తలారి దేవ ప్రకాష్, ఆదెర్ల వినయ్ కుమార్, చిలుముల భరత్, జి నరేష్ తదితరులు ఉన్నారు.



## భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి వేడుకలు

### వైరాలో ఘనంగా నిర్వహించారు

**వైరా టౌన్ జులై 6 (ప్రభాతవార్త)**

వైరా మండల పార్టీ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త, భారత ఉపప్రధాని డా. బాబు జగ్జీవనరామ్ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. 1946లో, జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక



ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం. అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, పెద్దపోలు లక్ష్మయ్య, కర్నాటి హనుమంతరావు, పువ్వాళ్ళ రాము, చెరుకూరి కిరణ్, ఒకటో వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, కన్నెగటి నగేష్, జాలాది రామకృష్ణ, తెళ్ళూరి వీరయ్య, ఆది ఆనందరావు, ఏదునూరి కోటయ్య, బత్తుల శ్రీను, బండారు నాగరాజు, కన్నెగటి హుస్సేన్, బొడ్డు కృష్ణ, నారపోగు రవి, కంభపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వైరా మున్సిపాలిటీ 1వ, 20వ వార్డుల్లో సర్ కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం

**వైరా టౌన్ జులై 6 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ మరియు 20వ వార్డుల్లో ప్రత్యేక ఓటర్ల సమగ్ర పునశ్చరణ (సర్) కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లను కలిసి సర్ కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారాలను చూపిస్తూ పూర్తి వివరాలు తెలియజేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు



లేకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. నాయకులు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ ప్రత్యేక ఓటర్ల సమగ్ర పునశ్చరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని కోరారు. ఓటును రక్షి ంచుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనే ఉందని, ఓటరు జాబితాలో ఏవైనా లోపాలు, సందేహాలు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత బి ఎల్ ఓలు, బి ఎల్ ఏలను సంప్రదించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ద్వారానే ప్రజాస్వామ్యంలో ప్రజల స్వరం ప్రతిధ్వనిస్తుందని పేర్కొన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పామ్మి అశోక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, తేళ్లూరి వీరయ్య, కంభంపాటి సత్యనారాయణ, ఉంద్రు శ్యాంబాబు, 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్షి ్మశ్యాంబాబు, వాంకుడోత్ భిక్యా, తేజావత్ బాలమ్మ, మాజీ కౌన్సిలర్ గుగులోతు లక్షీ ్మబాయి, తేజావత్ రాము, గుగులోతు దుర్గ, పృథ్వీ, 1వ వార్డు కౌన్సిలర్ మోర్ శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు బుడిగి వెంకన్న, కురిశెట్టి వెంకటేశ్వర్లు (నడిపి), దురిశెట్టి నరసింహారావు, మరికంటి గోపి, దాసరి నాగరాజు, దాసరాజు కుటుంబరావు, యాకోబు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### అండగా నిలిచి అభివృద్ధి చేస్తాం

### లబ్ధిదారులకు చెక్కులు, రైతులకు పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**

అభివృద్ధి, సంక్షేమం లో అగ్రగామిగా నిలిచిన ప్రజా పాలన ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని ఇల్లందు ఎ మ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి. రాంబాబు, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్రు నాయక్ కోరారు. కామేపల్లి రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య 32 మంది కళ్యాణ లక్షి ్మ లబ్ధిదారులకు, 53 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రైతులకు ప్రభుత్వం నూరు శాతం సబ్సిడీపై సరఫరా చేసిన పత్తి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రసంగించారు. అన్ని వర్గాల ప్రజలకు తాము అండగా నిలిచి అభివృద్ధి సంక్షేమాన్ని మరింత వేగవంతంగా అమలు చేస్తామన్నారు. పేదలు, మహిళలు, రోగులు, రైతులకు కొండంత అండగా ఉంటామన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. 55 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ఎంపీడీవో వివిఎస్ శాస్త్రి, మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, ఆర్ ఐ విజయభాస్కర్, జిపిఓ అనిల్, ఏఈఓ బి. జగదీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, తోటకూరి శివయ్య, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాం నాయక్, సర్పంచులు, ఉపసర్పంచ్ లు, లబ్ధిదారులు, గ్రామస్తులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ముమ్మరంగా సింగరేణి అధికారులు రిలే నిరాహార దీక్షలు...

**- 8వ రోజుకి చేరిన రిలే నిరాహార దీక్షలు...**

**సత్తుపల్లి జూలై 6 ప్రభాతవార్త:**

తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ సింగరేణి శాఖ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికిఎనిమిదవ రోజుకివిజయవంతంగాచేరుకున్నాయి. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు అధికారులు శాంతియుత రీతిలో ఈ నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. సోమవారం దీక్ష శిబిరానికి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఎడ్యుకేషన్ ఎస్వి చారి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ రోజు దీక్షలో కింది సీనియర్ అధికారులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. జి.వి. రావు, డి.జి.ఎం (ఈ అండ్ ఎం) కిష్టారం ఓసి, ఈ ఈ ( ఈ అండ్ ఎం) కె. జగదీష్, జె.వి.ఆర్ ఓసి జి. శ్రీనివాస్, ఇ.ఇ (ఈ అండ్ ఎం ), జె.వి.ఆర్ సిహెచ్ పిమహమ్మద్ జహీద్, సీనియర్ యు.ఎమ్, జె.వి.ఆర్ ఓసి నుండి కూర్చున్నారు. "పే అప్‌గ్రేడేషన్ పి.ఆర్.పి మా హక్కు" అనే నినాదంతో అధికారులు ఈ క్రింది ముఖ్యమైన డిమాండ్ల



పరిష్కారం కోసం పట్టుబడుతున్నారు:పే అప్‌గ్రేడేషన్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారులకు సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పే అప్‌గ్రేడేషన్‌ను వెంటనేచేయాలి. పి.ఆర్.పి చెల్లింపు,నిలిపివేసిన పి.ఆర్.పి బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలి. అనే డిమాండ్స్ తో దీక్షలు చేస్తున్నారు. అధికారులు ఎంతో కష్టపడి సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నప్పటికీ, యాజమాన్యం వారి సమస్యలనుపట్టించుకోకపోవడం పట్ల అసోసియేషన్ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్.సి.సి.ఎల్ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి చర్చలు జరపాలని, లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అసోసియేషన్ నాయకులు హెచ్చరించారు.

## సత్తుపల్లి డిపోను సందర్శించినఆర్టీసీ ఈడి సోలోమన్..

**- అధికారులకు పలు సూచనలు చేసిన ఈడి**

**సత్తుపల్లి జూలై 6 ప్రభాతవార్త:**



సత్తుపల్లి ఆర్టీసీ డిపోను సోమవారం కరీంనగర్ జోన్ ఆర్టీసీఈడి సోలోమాన్ సందర్శించారు. ఈ సందర్భంగా డిపో గ్యారేజీలో ఉద్యోగులతో సమావేశమై వనమహోత్సవంలో ఆరోం సరిరాంతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం బస్టాండ్ ను పరిశీలించి డీఎం లక్ష్మీనారాయణ కు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసం డ్రైవర్లు ఎప్పటికప్పుడు బస్సులను ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, ముందుగా ఎలక్ట్రికల్ ప్రాబ్లమ్స్ ఏమన్నా ఉన్నాయా అని గమనించుకోవాలని సూచించారు. బ్రేక్ డౌన్ లేకుండా



చూసుకోవాలని మళ్లీ జరగకుండా టెక్నికల్ సెమినార్లు అధికారులతోపాటు హైదరాబాద్యాజమాన్యాలతో నిర్వహించాలని సూచించారు. ఆదాయం ఖర్చు రెండు ఒకేలాగా చూస్తామని వాటి నియంత్రణ ఉన్నప్పుడే డిపో ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చునన్నారు. ముఖ్యంగా డిపో ఉద్యోగుల సంరక్షణ, ఆరోగ్యం ధ్యేయంగా పనిచేస్తున్నామని, వారికోసం రెస్ట్ రూమ్, రెస్ట్ టైం వంటి అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నామని ఈడి అన్నారు. ప్రయాణికులకు బస్సులు సమయాలు తెలిసేలా వెల్కమ్ గ్రీటింగ్స్ డ్రైవర్లు, కండక్టర్లచేతచెప్పిస్తున్నామని, దీంతో మంచి ఫలితాలు వస్తున్నాయని ఈడి సోలోమన్అన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు వారి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని, దీంతో వారిని గమ్యస్థానానికి వారిని సురక్షితంగా చేర్చే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో ఓపీఆర్ఎస్ సర్వీసులను వినియోగించుకోవాలని, గమ్యం యాప్, ఆన్ లైన్ లో టికెట్ బుకింగ్ సెల్ ఫోన్ ద్వారా ముందుగానే రిజర్వేషన్ చేసుకునే అవకాశంకల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఆర్ఎం సాయిరాం డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బుగ్గపాడు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా...

**- ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చేస్తా ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి జూలై 6 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మండలంలోని బుగ్గపాడుగ్రామానికి అర్హులైన వారి అందరికీ అందే విధంగా కృషి చేస్తానని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మండలంలోని బుగ్గపాడు రుద్రాక్ష పెల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీలు ఏర్పాటు అనంతరం సోమవారం బుగ్గపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లుహాజరై గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి కోసం తమ వంతు శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. బొగ్గపాడు గ్రామం లోని నిలిచిపోయిన ఫుడ్ పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కృషి వల్ల ఏర్పాటుచేసిన ఆక్వా పరిశ్రమలో స్థానిక గ్రామస్తులకు టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ ఉద్యోగాలు కల్పిస్తామని ఈ



సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. రానున్న కాలంలో బుగ్గపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవటానికి కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే దంపతులు కోరారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరటంతో వారికి కండవాలు కప్పిఎమ్మెల్యేదంపతులువారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, బుగ్గపాడు, రుద్రాక్ష పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పరస రాఘవరావు, పిన్నమనేని దామోదరావు, జిల్లా పార్టీ సెక్రెటరీ అలావత్ అర్జున్, కాంగ్రెస్ నాయకులు తుమ్మూరు రవీంద్రబాబు, గోపాల్ రావు, రుద్రాక్ష పల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, పాయం నాగేంద్రబాబు, భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బత్తుల భరత్, కొరస వసంతరావు, సారా రవి, మహిళ నాయకురాలు నిర్మల, కార్యకర్తలు వార్డ్ నెంబర్స్ పాల్గొన్న వారిలో ఉన్నారు.




## బస్ షెల్టర్ నిర్మాణ పనుల పరిశీలించిన సర్పంచ్

**పెనుబల్లి, జులై 06, ప్రభాతవార్త:**



పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని లంకాసాగర్ క్రాస్ రోడ్ వద్ద చేపడుతున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ గాయం రమేష్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో బస్ షెల్టర్ నిర్మాణ పనులు చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి. నాగేంద్ర బాబు పాల్గొన్నారు. జిల్లా దిశ కమిటీ సభ్యులు కిశోర్ పోతురాజు నిర్మాణ పనులను పరిశీలించారు.

## కల్లూరు పిహెచ్సి జోరుగా హెచ్పివీ వ్యాక్సిన్

**- బాలికలు బాగుంటేనే భావిభారతం**

**- సర్వైకల్ క్యాన్సర్ రాకుండా రక్ష**

**- కల్లూరు (ఖాన్ ఖాన్ పేట) పిహెచ్సి వైద్యులు**



**వి.నవ్య కాంత్**

**కల్లూరు, జులై 06, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో వారు ఎటువంటి సర్వైకల్ క్యాన్సర్ కు గురి కాకుండా కాపాడాలనే ఉద్దేశంతో ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పి వి ( హ్యూమన్ పాపిలోమా వైరస్ ) వ్యాక్సిన్ ను కల్లూరు నందుగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య కాంత్ మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ ద్వారా బాలికలు భవిష్యత్తులో వచ్చే సర్వైకల్ క్యాన్సర్( గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ )వంటి వాటికి గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. కావున 9నుండి 14 సంవత్సరాలలోపు బాలికలు తప్పనిసరిగా ఉచితంగా లభించే వ్యాక్సిన్ ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## కల్లూరు ఎన్ఎస్పి సర్కిల్ ఎస్ ఈ గా జి శ్రీకాంత్

**కల్లూరు, జులై 06, ప్రభాతవార్త:**



కల్లూరు ఎన్ఎస్పి సర్కిల్ ఎస్ ఈ గా జి శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కల్లూరు లోని కార్యాలయంలో ఈ సురేష్ బాబు, డి ఈ రాజ రత్నాకర్, మధిర, సత్తుపల్లి డిఇలు, జేఈ లు కార్యాలయ డిఈ, నవీన్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఆయనకు శాలువా పుష్పగుచ్ఛాల తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉండి, నీటి సరఫరా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా న్యాయం చేస్తామని పేర్కొన్నారు. రైతులు ప్రజలు సమస్యలు కానీ అవసరాల నిమిత్తం నేరుగా కార్యాలయం కు వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## వి.బి.రామ్ జీ పథకమును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా ఆందోళ

**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త :**

వి.బి.రామ్ జీ పథకమును రద్దు చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వారు నినాదాలు చేశారు. అనంతరం, స్థానిక



ఎంపీడీవో యం.యర్రయ్యకు వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సన్న, చిన్నకారు రైతులకు నష్టం చేసే వి.బి.రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 40!! నిధులు సమకూర్చాల్సి ఉన్నదని, ఈ బిల్లులో గ్రామాలలో ఉన్న వ్యవసాయ కూలీలందరికీ పని కల్పించే విధానం లేదని విమర్శించారు. ప్రజలకు నష్టం చేసే పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించటం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం నుంచి వైదొలికి పోరాటం లోకి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.రామిరెడ్డి మాట్లాడుతూమహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు మే నెల నుండి ఈనాటి వరకు ఉన్న పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గి నరసింహారావు, పెదపాక మల్లేశ్వరరావు, సంఘం నాయకులు ఎస్కె మహమ్మద్, కూచిపూడి శ్రీదేవి, కే.జానకి, కాల్వ కోటేశ్వరరావు, అంగడాల వెంకటప్పయ్య, సంపటి నాగేశ్వరరావు, దిరావత్ నాగేశ్వరరావు, గరికపాటి మధు, సామాల మల్లికార్జునరావు, పొట్టపింజర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సామజిక సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

**నేలకొండపల్లి,జూలై 6 ప్రభాతవార్త :**

భారతదేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప సామాజిక సంస్కర్త అని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఘనంగా కొనియాడారు. సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటంకు బిజెపి నేతలు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా బాబూ జగ్జీవన్ రామ్ పోరాడారని ఆయన అన్నారు. వెనుకబడిన, దళిత వర్గాల హక్కుల కోసం జగ్జీవన్ రామ్ నిరంతరం శ్రమించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మండల బిజెపి నాయకులు భవనాసి దుర్గారావు, షేక్. షరీఫుద్దీన్,సూరెపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, పుట్టా సత్యనారాయణ, తేజవత్ నాగరాజు, కాళంగి వెంకటేశ్వర్లు, గెల్లా నాగసాయి, బానోత్ శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**

భారతీయ జనసంఘ్ స్థాపకుడు, దేశభక్తుడు, విద్యావేత్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి జయంతి వేడుకలు సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ఆధ్వర్యంలో ఘనం



గా నిర్వహించారు. తొలుత శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటంకు బిజెపి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగాబీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో నిషాన్ నహి చలెంగే అంటూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇచ్చిన నినాదం స్ఫూర్తి దాయకమని ఆయన చెప్పారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశ సమగ్రత, ఐక్యత కోసం చేసిన త్యాగాలను, సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, మండల బిజెపి నాయకులు భవనాసి దుర్గారావు, షేక్. షరీఫుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్,.గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తేజవత్ నాగరాజు, కాళంగి వెంకటేశ్వర్లు, గెల్లా నాగసాయి, బానోత్ శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలుకు అస్వస్థత

### సకాలంలో హాస్పిటల్ కు తరలించిన ఆర్టీసీ బస్సు డ్రైవర్

### ఆర్టీసీ డ్రైవర్ ఔదార్యం పట్ల ప్రయాణికులు హర్షం

**నేలకొండపల్లి, జూలై 6 ప్రభాతవార్త :**

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలు అస్వస్థతకు గురైంది. ప్రయాణికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో సోమవారం మహబూబాబాద్ జిల్లా, మరిపెండ మండలం లోని ఎరజర్ల గ్రామానికి చెందిన ఎలగాల



కీతమ్మ, భర్త వెంకన్నతో కలిసి కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కొద్ది దూరం వెళ్లగానే బస్సులో ఉన్న కీతమ్మ అస్వస్థతకు గురై బస్సులో సీటులోనే పడిపోయింది. దీంతో సహచర ప్రయాణికులు విషయంను డ్రైవర్ కు చెప్పటంతో వెంటనే బస్సు ను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ వద్దకు తీసుకెళ్లారు. అపస్మారక స్థితిలో ఉన్న కీతమ్మకు ప్రధమ చికిత్స చేయించారు. కోలుకున్న తరువాత ఆమె తో పాటు ప్రయాణికులు అంతా కలిసి ఆదే బస్సులోనే తిరిగి ఖమ్మం వెళ్లారు.

## సిపిఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు సేవలు మరువలేనివి

### జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ

**కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు మృతి తీరని లోటు అని వారి సేవలు మరువలేనివని జిల్లా సిపిఎం నాయకులు దుగ్గి కృష్ణ అ న్నారు.సోమవారం నిర్వహించిన మల్లెంపాటి శ్రీనివాసరావు ఐదవ,వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు చిత్రపటా నికి, స్మారక స్తూపానికి దుగ్గి కృష్ణతోపాటు మండల పార్టీ కార్యదర్శి అంబటి శ్రీనివా స్ రెడ్డి, మాజీ మండల పార్టీ కార్యదర్శి బాదావత్ శ్రీను పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి సేవలను కొనియాడారు.వారి పోరాట పటిమ అందరికీ స్ఫూర్తిదా యకమన్నారు.ఈ కార్యక్రమంలో శాఖ కా ర్యదర్శి ఉప్పతల వెంకన్న,వ్యవసాయ కా ర్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, శ్రీనివాసరావు అల్లుడు కృష్ణ, నిర్మల,మనవడు మనవరాలు,రైతు సం ఘం మండల కార్యదర్శి సకినాల శీను, సీనియర్ నాయకులు వెంకన్న,డి.ప్రసాద్ రావు,కనికరపు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.






## రాదను సన్మానించిన మున్నూరు కాపులు..

**తల్లాడ జులై 6 :ప్రభాతవార్త**

నైపుణ్యంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో కోటగిరి రాధ చేసిన కృషి అభినందనీయమని మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు దాళం



శెట్టి శ్రీనివాసరావు కొని ఆడారు సోమవారం ఇటీవల పదవి విరమణ పొందిన కోటగిరి రాదను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపిక అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె ఎక్కడ పని చేసిన ఆ పాఠశాల రూపురేఖలు మార్చి పాఠశాల లను ప్రగతి పదంలో నడిపించిన ఘనత ఆమెకి దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో గోవింద శ్రీనివాసరావు ఎర్రి నరసింహారావు మంగాపురం సర్పంచ్ డి నరసింహారావు కోసూరు వేలాద్రి చలమాల రాధాకృష్ణమూర్తి గూగుల్ వెంకటేశ్వరరావు కంభంపాటి కాలేశ్వరరావు సంపటం ప్రసాద్ కోటగిరి ప్రవీణ్ పాల్గొన్నారు

## దాతల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం..

**తల్లాడ జులై 6: ప్రభాతవార్త**

దివంగత సినీ నిర్మాత కేతినేని బాబు జ్ఞాపకార్థం అంజినాపురంలో గ్రామస్తులు గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరిచంద్ర కొనియాడారు సోమవారం అంజనాపురంలో సర్పంచ్ రాధాకృష్ణయ్య ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు తో కలిసి గ్రంథాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అంజనాపురం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆలోచన రావడం దానికి తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామస్తులు ఏర్పాటు చేయడం పట్ల హర్ష వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో కిన్నెర వెంకటేశ్వరావు కేతినేని వీర రామారావు ఏ రాంబాబు వంశీ రాంబాబు నాగయ్య తదితరులు పాల్గొన్నారు



# మద్యం సిండికేట్ ఆగడాలు

**విచ్చల విడిగా బెల్ట్ షాపులు**

**ఏంసూర్, పెనుబల్లి, కల్లూరులో, వేల సంఖ్యలో విస్తరించిన అడ్డాలు**

**అధిక ధరలతో తాగుబోతుల జేబులుకిచిల్లులు**

**ప్రతి వంద మంది జనాభాకి రెండు షాపులు**

**తెలంగాణ సర్కారు నిబంధనలు అమలేదిక్కడ**

**ఎక్సైజ్ చట్టానికి తూట్లు**

**లైసెన్స్ దుకాణాల నుంచి దొడ్డి దారిన అక్రమ రవాణా మద్యం**

**సత్తుపల్లి జూలై 6 ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గంలోని మద్యం మాఫియా సిండికేట్ ఆగడాలు రోజురోజుకీ పేచ్చు మీరు పోయి లైసెన్సు దుకాణాల నుంచి అక్రమంగా దొడ్డి దారిన అడ్డాలకు, తరలించి అధిక రేట్లకు మద్యాన్ని విక్రయించి తాగు బోతులు జేబులు చిల్లుపడేటట్లు చేస్తున్నారని గ్రామాల్లో మద్యం మాఫియా సిండికేట్ల పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత కొన్ని నెలలుగా ఎమ్మార్పీ రేట్లుకు అమ్మిన మద్యాన్ని ఈ మధ్య కాలంలో మద్యం వ్యాపారులు అంతా కలిసి సిండికేట్ గా తయారై గ్రామాల్లో విపరీతంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ తాగుబోతుల రక్తాన్ని పిండుతున్నారని మద్యం ప్రియుల నుండి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. సిండికేట్ గా ఏర్పడిన మద్యం మాఫియా ఆగడాలను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ, మామూళ్ల మత్తులో, నిద్రావస్థలో జోగుతూ ఉంటే, నాకేంటి అన్న ధీమాతో గ్రామాల్లో సిండికేట్ మాఫియా చెలరేగి పోతుంది.

**అధికారిక షాపులు 12, వేల సంఖ్యలో అక్రమ షాపులు....**

అధికారికంగా ఏంసూరు మండలంలో మూ డు, పెనుబల్లి మండలంలో నాలుగు, కల్లూరు మండలంలో ఐదు, దుకాణాలకు చొప్పున 12 దుకాణాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి. కానీ దుకాణదారులు సిండికేట్ అయి న దగ్గర్నుంచి ప్రతి 100 మంది జనాభా కి రెం డు షాపులు అనధికారిక బెల్ట్ షాపులు చొప్పు న గ్రామాల్లో ఏర్పాటుచేసి మద్యం మాఫి యా రాజ్యమేలుతుంది. లైసెన్స్ దుకాణంలో లేన్ టు వంటి మద్యం బాటిల్స్, బెల్టు షాపులలో విలు వైన మద్యం ఉండటం విశేషం. మద్యం వ్యా పారులు సిండికేట్ కాకముందు గతంతో ఎమ్మా ర్పీ ధరలకే మద్యం కొనుగోలు చేసి తాగే వార



వ ం ని మద్యం వ్యాపా రులు సిండికేట్ అయి నా ఈ మధ్యకాలంలో ఒక్కో బాటిల్ అద నంగా ఎమ్మార్పీ కన్నా 30 రూపాయల నుంచి 40 రూ పాయల వరకు రేటు పెట్టి కొనుక్కోవాలి వస్తు ందనిమద్యంప్రియులుఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

**బెల్ షాపులు కట్టడం చేయండి....**

అక్రమంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు పెట్టి కొనసాగిస్తున్న షాపులపై తెలంగాణ ప్రభుత్వం కట్టడి చేయండి అని నిబంధనలు విధించింది. తెలంగాణ ఆప్కారి చట్టం 17/1968 లోని మొదటి ఏడు చాప్టర్లు చెబుతున్న ప్రకారం ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందబడిన లిక్కర్ దుకాణాల్లో మాత్రమే సేల్స్ ఉండాలని, దొంగ దిగుమతులు లేదా ఎగుమతులు విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖ వారే పూర్తిస్థాయి పర్యవేక్షణ ద్వారా నియంత్రించాలని ఆ ఆప్కారి శాఖ కనుక ఈ విషయంలో విఫలమైతే ఆ అధికారుల మీద కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని అంతేకాదు తాజా ప్రభుత్వ నిబంధనలోనూ పకడ్బందీగా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. బెల్ట్ దుకాణాల నియంత్రణకు ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ, లు నిరంతరం రైడ్ చేస్తూ కఠిన చర్యలు తీసు కోవాల్సి ఉంటుందని సూచించారు. ఈ విష యంలో అధికారుల మీద క్రమశిక్షణ చర్యలు అవసరమైతే సస్పెన్షన్ కూడా వెనుకాడొద్దు అన్నారు. లైసెన్సు లిక్కర్ దుకాణాలతో పాటు అనుబంధ వ్యాపారాలు (సర్రో గేట్ అవుట్లెట్స్) ఎట్టి ప రిస్థి తు ల్ల అ లాం టి అడ్డాలకు ఎవరైతే లైసెన్స్ హోల్డర్లు తమ మద్యాన్ని సరఫరా చేస్తున్నారో దాన్ని గుర్తించి అ య ం ఆ ధ్ ౖ జ్డ ద్ ం కా ణా న్న చట్టపరిధిలో చర్యలకు అనివార్య మన్నారు. అ న ం మ ం తు ం లే ని మద్యం విక్రయాల నియంత్రణకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. వీరు మెరుపు దాడులు చేసి చీకటి వ్యాపారాన్ని అడ్డుకోవలసి ఉంది. నిరంతరం నిఘా కోసం సీసీ కెమెరాలు కూడా అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవా ల్సిందిగా ప్రభుత్వం ఆప్కారి శాఖ కు అనుమతి ఇచ్చింది. బెల్ట్ షాపుల అరికట్టటంలో ప్రభుత్వ నిబంధనలు ఉండటమే కాకుండా రాష్ట్ర హైకోర్టులో 25 11 2025న ఓ కేసులో గౌరవ జస్టిస్ బి విజయ్ సేన్ రెడ్డి స్పష్టమైన తీర్పు చెప్పారు. బెల్టు దుకాణాల వల్ల సమాజానికి చెడు కలుగుతుందని, వీటి విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆందోళన వ్యక్తం చేయటం తెలిసిందే. ఈ విధంగా తెలంగాణ హైకోర్టులో ఈ చీకటి వ్యాపారాన్ని అడ్డుకోవటానికి ఎన్నో పిటిషన్లు పడ్డాయి. అన్నిటిలోనూ ఒకటే తీర్పులు ఈ బెల్ట్ షాపులు బ్రేక్ చేయాలని ఇవ్వటం జరిగింది. మరిన్ని వివరాలతో రేపటి సంచకలో...

# శునకాలతో శోకాలు... అంజిలతో రంది...

**ఇల్లందు పట్టణంలో పురప్రజల అవస్థలు**

**చెట్ల మధ్యలవేలాడుతున్న విద్యుత్ వైర్లు**

**వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం**

**పట్టించుకోని పాలకులు, అధికారులు**

**వీధి కుక్కలు, కోతులు, పందులు చెత్తకుప్పలపై ఆవాసం**

**వార్డులలో పర్యటించిన చైర్పర్సన్.. సమస్యల పరిష్కారం శూన్యం**

**పట్టణంలోని సమస్యలకు పరిష్కారం లభించేనా..?**

**ఇల్లందు, ప్రభాతవార్త**

ఇల్లందు పట్టణంలో ప్రజల భద్రత ప్రశ్నా ర్థకంగా మారింది. ఒకవైపు వీధి శునకాల బెడద, మరోవైపు చెట్ల కొమ్మల మధ్య వేలాడుతున్న విద్యుత్ వైర్లు, ఇంకోవైపు కోతుల దాడులతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రోజురోజుకూ సమస్యలు తీవ్రమవుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన తర్వాతే అధికారులు స్పందిస్తారా అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శునకాలతో శోకాలు... వేలాడుతున్న వైర్లతో వణుకు...**

పట్టణంలోని అనేక కాలనీలు, ప్రధాన రహదారుల్లో వీధి శునకాల సంచారం విపరీతంగా పెరిగింది. చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో అనేక ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు చెట్ల కొమ్మల్లో చిక్కుకుని వేలాడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**కోతులతో కష్టాల్లో ప్రజలు..**

పట్టణంలో కోతుల బెడద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు కష్టాలకు గురిచేస్తుంది. విధుల్లో గుంపులు గుంపులుగా కోతులు వచ్చి పోయే వారిని వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే సమయంలో చిన్నారులను వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇక ఇంటి తలుపులు ఏమాత్రం తెరిచి ఉన్న ఇంట్లోకి చేరబడి గందరగోరాన్ని సృష్టిస్తున్నాయి.

**ప్రమాదం జరిగితేనే అధికారులకు కళ్లు తెరుచుకుంటాయా..?**

వర్షాకాలంలో తడి వాతావరణం కారణంగా విద్యుత్ వైర్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష ్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రాణనష్టం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇల్లందులో నిర్లక్ష ్య పాలనకు ప్రజల ప్రాణాలే బలికావాలా..?**

పట్టణంలో ప్రజా భద్రతకు సంబంధించిన సమస్యలు పేరుకుపోతున్నా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్, విద్యుత్, అటవీ శాఖలు సమిష్టిగా స్పందించి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

**కోతులకు కుక్కలకు ఆవాసాలుగా చెత్తకుప్పలు..**

పట్టణంలోని పలు వార్డుల్లో చెత్త పేరుకుపోయి కుక్కలకు కోతులకు పలు పశువులకు ఆవాసంగా నిలిచా యంటూ ప్రజలు వాపోతున్నారు. వార్డులలో చిత్త సేకరణకు వాహనాలు వస్తున్నప్పటికీ కొంతమంది చెత్తను సృష్టిస్తుండడంతో చెత్త కుళ్ళి దుర్గంధం తోపాటుగా దోమలకు సైతం ఆవాసాలుగా మారాయని వర్షాకాలంలో పారిశుధ్యం చేపట్టకపోతే విష జ్వరాల బారిన ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదు.

**చైర్పర్సన్ పర్యటనలే తప్ప పరిష్కరించింది లేదు.?**

ఇల్లెందు మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి చేపట్టిన నేపథ్యంలో వార్డుల పర్యటనను చేపట్టిన చైర్ పర్సన్ కు వార్డులలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజలు విన్నవించారు. ఆ సమయంలో సమస్యలను నేరుగా పరిశీలించి వెళ్లిన చైర్ పర్సన్ వెంటనే సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా నేటికీ ఆ సమస్యలు అలాగే ఉన్నాయని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఇకపోతేస్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు కేవలం హామీలకే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష ్యం కొనసాగుతుండటంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఇప్పటికైనా పాలకులు అధికారులు వార్డులలో నిలబడి ఉన్న సమస్యలు ముఖ్యంగా మృత్యు పాశాలుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, ప్రజలకు సమస్యగా మారిన వీధి కుక్కలను కోతులను వెంటనే నివారించాలని ప్రజల నుంచి గట్టిగా వినపడుతున్న డిమాండ్. వీటిపై స్పందిస్తారా లేక ప్రకటనలతోనే సరిపుచ్చుతారా వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పుర ప్రజలు పేర్కొంటున్నారు.




# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి...

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**అందజేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలు తిరిగి సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**

**పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులు మరింత వేగవంతం చేయాలి**

**ఖమ్మం బ్యూరో,ప్రభారవార్త**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు/ జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షి ంచారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వీడియో సమావేశంలో పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి పట్టణ ప్రాంతాల్లో పంపిణీ ఆశించిన స్థాయిలో లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారంలోగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని ఖిఅబ్సెంట్ఖిగా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు. అందజేసిన ప్రతి ఎన్యూమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్ర వ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌వోలు) సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. అవసరమైన చోట ఎక్స్‌పీరియన్స్ ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్‌వోలకు సహకారం అందించాలని తెలిపారు. పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలపై తప్పనిసరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన గడువుల్లోగా పూర్తి చేయాలని, అదే సమయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో 99.5 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటి వరకు 20.9 శాతం ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. పనితీరు బలహీనంగా ఉన్న బూత్ లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) గుర్తించి, వారికి సూపర్‌వైజర్లను సహాయంగా నియమించినట్లు తెలిపారు. ఓటర్లకు అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లాలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 5 శాతం చొప్పున ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ జరుగుతోందని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన ఓటర్లకు సంబంధిత ధృవీకరణ పత్రాలు పొందేందుకు దరఖాస్తు చేసుకునేలా అధికారులు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా అన్ని విధాలా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా సబ్సిడీ గ్యాస్ దందా..

**హోటళ్లు..ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కమర్షియల్ బదులు గృహ వినియోగ సిలిండర్లు..!**

**ఐదు రోజులకు ఒక సిలిండర్ ఎలా వస్తోంది..?**

**ఒక్కో సిలిండర్ రూ.2,000 నుండి రూ.3000 వేల వరకు విక్రయం..**

**గ్యాస్ ఏజెన్సీ డీలర్ల పాత్ర పై అనుమానాలు.**

**విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్..**

*ఏన్కూరు, జూలై 06, ప్రభాతవార్త :*

మండలంలో హోటళ్లు..ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లకు బదులుగా..గృహ వినియోగ సబ్సి డీ ఎల్పీజీ సిలిండర్లు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వ్యాపార అవసరాల కోసం తప్పనిసరిగా కమర్షియల్ సిలిండర్లను ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ వ్యాపారులు తక్కువ ధరలో లభించే గృహ వినియోగ సి లిండర్లను ఉపయోగిస్తూ..ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సాధారణ హోటళ్లు..రెస్టారెంట్లు..టిఫిన్ సెంటర్లు..ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు వంటి వ్యాపార సంస్థలు అధిక వినియోగం కారణంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలి.ఇందుకోసం ఆయిల్ కంపెనీలు ప్రత్యేకంగా కమర్షియల్ కనెక్షన్లు కూడా అందిస్తున్నాయి. మండలంలోని వ్యాపార సంస్థల్లో..గృహ వినియోగ సిలిండర్లు కనిపిస్తున్నాయనే ఆరోపణ లు స్థానికంగా చర్చ నీయాంశముగా మారాయి.

**వారంకు ఒక సిలిండర్ ఎలా వస్తుంది..?**

గృహ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు సాధారణ కుటుంబ అవసరాలకు మాత్రమే పరిమితం.ఒక సిలిండర్ బుక్ చేసిన తర్వాత మళ్లీ మరో గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవడానికి 45 రోజుల నిర్దిష్ట వ్యవధి ఉంటుంది.అలాం టప్పుడు హోటళ్లు..ఫాస్ట్ ఫుడ్..సెంటర్లలో ఐదు నుంచి..ఏడు రోజులకు ఒక కొత్త గృహ వినియోగ సిలిండర్ ఎలా వస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వ్యాపార సంస్థల్లో రోజు వారీ గ్యాస్ వినియోగం అధికంగా ఉండటంతో ఒక సి లిండర్ కొద్ది రోజుల్లోనే ఖాళీ అవుతుంది.అయినప్పటికీ వరుసగా గృహ వినియోగ సిలిండర్లు అందుబాటులోకి రా వడం పై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**డీలర్ల ప్రమేయం ఉందా..?**

వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న ఈ గృహ వినియోగ సిలిండర్లు..ఎక్క నుంచి వస్తున్నాయి..? వీటి సరఫరా లో గ్యాస్ ఏజెన్సీలకు చెందిన కొందరు సిబ్బంది..లేదా డీలర్ల ప్రమేయం ఉందా..? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నా యి.ఒక్కో సిలిండర్ కు 2,000 వేల రూపాయలు నుండి..3000 వేల రూపాయల వరకు వసూలు చేస్తూ బ్లాక్ లో విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది.సంబంధిత అధికారులు విచారణ చేపడితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవ కాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**ప్రభుత్వ సబ్సిడీ దుర్వినియోగం.**

.ప్రభుత్వ సామాన్య ప్రజల కోసం సబ్సిడీతో అందించే గ్యాస్ సిలిండర్లు..వ్యాపార అవసరాలకు మళ్లడం వల్ల ప్రభు త్వానికి ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.నిజమైన గృహ వినియోగదారుల కోసం ఉద్దేశించిన సబ్సిడీని వ్యాపారులు అక్రమంగా ఉపయోగించుకోవడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు.

**ప్రత్యేక తనిఖీ నిర్వహించాలి.**

మండలంలోని హోటళ్లు..ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు..టిఫిన్ సెంటర్లపై విజిలెన్స్..పౌర సరఫరాల శాఖ..ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.గృహ వినియోగ సిలిండర్ల ను వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న ట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడాల్సిన చోట..గృహ వినియోగ సబ్సిడీ సిలిండర్లు ఎలా వినియోగిస్తు న్నారు..? ఐదు రోజులకు ఒక కొత్త సిలిం డర్ ఎక్కడ నుంచి వస్తోంది..? దీనిపై అధికారులు వెంటనే విచారణ చేప ట్టాలి అని స్థానికులు కోరుతున్నారు.



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేపీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా..ఏర్పుల సుధాకర్ ఎన్నిక.

*ఏన్కూరు,జూలై 06,ప్రభాత వార్త :*

తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా..మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామా నికి చెందిన ఏర్పుల సుధాకర్ ఎన్నికయ్యారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి.లక్ష్మయ్య నుంచి ఉత్తర్వులు అం దాయి. ఏర్పుల సుధాకర్ మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో పశువైద్యశాలలో సహాయకుడిగా పని చే స్తున్నారు.ఏర్పుల సుధాకర్..పశువైద్యంలో ఇరవై ఏళ్లుగా విశిష్ట సేవలందించడంతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ అనేక అవార్డులు పొందారు.ఈ సందర్భంగా ఏర్పుల సుధాకర్ మాటా ్లడుతూ..ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా పోరాడతానని ఆయన అన్నారు.



## జంతువుల నుండి సంక్రమించే వ్యాధులపై అవగాహన అలవర్చుకోవాలి

**మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు**

*కామేపల్లి, జూలై 6 ప్రభాతవార్త:*

జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన అలవర్చుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు కోరారు.ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం



పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులకు జంతువుల నుండి మనుషులకు వ్యాపించే ముఖ్యమైన వ్యాధులు,అవి వ్యాపించే విధానం, వ్యాధుల లక్షణాలు,నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత పా టించడం, పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించడం, కుక్క లేదా పిల్లి కరిచినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదే విధంగా మనుషులు, జంతువులు, పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే "వన్ హెల్త్" భావన ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏ.శైల, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మురుగు నీటిమయం మండల కేంద్రం దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు

**అధ్వనమైమ డ్రైనేజీ పై డీవైఎఫ్ఐ వినతి**

*కారేపల్లి : జులై 6 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి మురుగునీటిమయంగా మారి ప్రజలను అవస్థల పాలు చేస్తుందని, అపరిశుభ్రతపై అధికారులు స్పందించాలని కోరుతూ డీవైఎఫ్ఐ సోమవారం ప్రజావాణిలో వినతిప్రతం అందజేసింది. వర్షపు నీరు, ఇళ్ళలో వాడుకుంటున్న నీరు రోడ్లమీదకు వచ్చి రోడ్లపై నడవలేని పరిస్థితి ఉందని వినతిలో తెలిపారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కారేపల్లి వీధులలో మురుగునీరు నిలువ ఉంటుందన్నారు. మసీదు రోడ్డు, మోడల్ స్కూల్ రోడ్డు , కారేపల్లి బస్టాండ్ సెంటర్, బీసీ కాలనీ, భరత్ నగర్, అంబేద్కర్ నగర్ లలో రహదారిపై మురుగునీటితో పాటు ఖాళీగా ఉన్న ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరిగి పందులు. దోమలు. కుక్కలకు నేలవుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అస్థవ్యస్త పారిశుధ్యంపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకుంటున్న దాఖలా లేదని విమర్శించారు. వర్షాకాలం కావడంతో పరిస్థితి మరి అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నదని, ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు జబ్బులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుధ్య చర్యలు చేపట్టకుంటే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బాధిత ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ మండల నాయకులు గాదే నరేష్, చిలుముల భరత్, సంపత్ తదితరులు ఉన్నారు.



## లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు

*కొత్తగూడ జులై 05 ప్రభాతవార్త :*

మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన ఒక యువతి ఫిర్యాదు మేరకు తీగల వీరస్వామి అలియాస్ ప్రేమ్ సాగర్ శుక్రవారం రోజు భర్త లేని సమయం చూసి ఇంట్లోకి చొరబడి వెనక నుంచి వెళ్లి లైంగికంగా బలవంతం చేయడానికి పాల్పడగా మహిళ చేతులు గట్టిగా పట్టుకోగా మహిళా అరవగా ఆ అరుపులు విని భర్త రాగా మహిళను వదిలి అతడు పారిపోయినాడుని తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

## కారేపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి వార్షిక బ్రహ్మోత్సవం

**అన్నదానాన్ని ప్రారంభించిన సర్పంచ్ మేదరి వీరప్రతాప్**

*కారేపల్లి జులై 6 ప్రభాతవార్త*

కారేపల్లిలోని పురాతన దేవాలయమై శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్స వాల రెండు రోజు ఆలయంలో అర్చకులు ముక్కామాల మల్లిఖార్జున శర్మ, సురేష్ శర్మ ల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకములు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులతో కుంకుమ పూజలు, గణపతి, మృత్యుంజయ నవగ్రహా శాంతి పూజలు జరిపించారు. ఈ పూజలలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు దంపతులు, సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం కమిటీ అధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్ (టోనీ) ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తురక నారాయణ, పెర్ని వెంకటేశ్వర్లు, పొలగాని శ్రీ నివాసరావు,పెద్దమ్మ సత్యనారాయణ, తురక రాంబాబు, పాసిన్ని



నాగేశ్వరరావు, పోతు రాములు, ఓరుగంటి రంగనాథ్, ఎనిక రవి చింతల సంపత్, యర్ర మాధవ్, తురక రవి, మల్లేష్, యవగందుల మధు తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలోని పలు సమస్యలు పరిష్కరించండి

**- భద్రాచలం పర్యటనకు వచ్చిన ఎంపీకి కాంగ్రెస్ నాయకులు వినతి**

**దుమ్ముగూడెం (ప్రభాతవార్త):** భద్రాచలం పర్యటనకు వచ్చిన మహబూబాబాద్ ఎంపీ బలరామ్ నాయక్ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ కు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి దుమ్ముగూడెం లో నెలకొని ఉన్న సమస్యలపై ఒక వినతి పత్రాన్ని సమర్పించారు దుమ్ముగూడెంప్రభుత్వ జూనియర్ కళాశాల హాస్టల్ ఏర్పాటు తపాలా శాఖ కార్యాలయ భవనం నిర్మాణం దుమ్ముగూడెం మండలంలో మిగిలి ఉన్న పలు సిసి రోడ్లు పై వినతి పత్రం అందించారు సానుకూలంగా స్పందించిన ఎంపీ ఎమ్మెల్యే సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దగ్గరకు తీసుకుని వెళ్లి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లంకా శ్రీనివాసరావు నాయకులు దర్శి సాంబశివరావు కెల్లా శేఖర్ గడ్డం బాలాజీ తోట రమేష్ దర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

**కొత్తగూడెం టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి వసతి గృహంలో సీసీ కెమెరాలు, ఏఎన్ఎంలను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, ఉమా నాయక్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోకు సర్పంచుల సన్మానం

**ములకలపల్లి, జూలై 06 ప్రభాతవార్త :** ములకలపల్లి మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణను సోమవారం మండలంలోని పలువురు సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో సాగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సర్పంచులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయనకు వివరించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గడ్డం సుజాత, మడకం విజయ, తుర్రం శ్రీను, కుంజా రవి,



ధర్మ, తానం పద్మ, మడకం రవి, కొరస ఆదిలక్ష్మి, కల్లూరి కిషోర్, కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్‌కు కాంగ్రెస్ నేతల నివాళి

**పాల్వంచ, జూలై 6 (ప్రభాతవార్త):** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం పాల్వంచ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్ కాల్వ భాస్కర్‌రావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి: కొత్వాల

**పాల్వంచ, జూలై 6 (ప్రభాతవార్త):** పాత పాల్వంచలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి సోమవారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదులో బీఎల్ఓలు, బీఎల్ఏలు చురుకుగా పనిచేసి ఈ నెల 24లోపు వంద శాతం నమోదు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక నాయకులు



# యాదాద్రి ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేటీపీఎస్‌లో నిరసన

**పాల్వంచ టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):** యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని ఏహెచ్పీ, సీహెచ్పీ విభాగాల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కేటీపీఎస్‌లో ఉద్యోగులు భారీ నిరసన చేపట్టారు. అంబేడ్కర్ సెంటర్ వద్ద జరిగిన ఆందోళనలో ఇంజనీర్లు, ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిసన్లు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ వల్ల ప్రజాప్రయోజనాలు దెబ్బతింటాయని, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. యాదాద్రి ప్లాంట్‌లోని తిబీశి, దిబీశి విభాగాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఈజేఏసీ చైర్మన్ రాజేందర్, కన్వీనర్ ఎస్.కె. యస్మీన్‌తో పాటు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో నే టాపర్...

**- గోల్డ్ మెడల్ సాధించిన యువ కెరటం డాక్టర్ మహ్మద్ ఫహీం**

**- నా తల్లితండ్రుల కృషి వల్లనే ఈ ఘనత...**

**కొత్తగూడెం టౌన్, జూలై 6 (ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ బస్టాండ్ ఏరియా మహ్మద్ సత్తార్ రెండవ కుమారుడు డాక్టర్ మహ్మద్ ఫహీం కి ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి గోల్డ్ మెడల్ అందించారు,మహ్మద్ ఫహీం చిన్నప్పటి నుండి విద్యా లో మొదటి ర్యాంక్ సాధించుకుంటూ ఇప్పుడు పి.జి లో యం.డి. మరియు యం.డి చేసి తెలంగాణ రాష్ట్రం లో టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు ప్రస్తుతం ఉస్మానియా హాస్పిటల్ నందు డాక్టర్ గా అనేక మందికి సేవలందిస్తున్నారు ఈ కార్యక్రమములో ఫహీం మాట్లాడుతూ నిను ఈ ఘనత సాధించినందుకు నాకు చాలా గర్వంగా ఆనందంగా ఉందని ప్రజలకు డాక్టర్ గా సేవ చేయడం దేవుడు నాకు ఇచ్చిన వరం,ఈ రోజు నిను ఈ స్థాయి లో ఉన్నాను అంటే దానికి కారణం మా తల్లితండ్రులు వారు నన్ను చిన్నప్పటి నుండి కష్టపడి చదివించారు నన్ను ఈ స్థాయికి తీసుకొనివచ్చారు వారు నాకు నిజమైన దేవుళ్ళు అని మహ్మద్ ఫహీం కొనియాడారు కొత్తగూడెం బిడ్డ గోల్డ్ మెడల్ సాధించడం చాలా గర్వకారణమని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జూలై 18న చెక్ బౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్

**- రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కారం..**

**- కక్షిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత**

**కొత్తగూడెం లీగల్, జూలై 6 (ప్రభాతవార్త):**



ఎన్.ఐ. యాక్ట్ సెక్షన్138 కింద నమోదైన చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసం ఈ నెల 18న (శనివారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. ప్రేమలత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. చెక్ బౌన్స్ కేసుల్లో రాజీకి అవకాశం ఉన్న ఫిర్యాదుదారులు, ప్రతివాదులు పరస్పర అంగీకారంతో తమ వివాదాలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. రాజీ ద్వారా సమయం, ధనం ఆదా అవుతాయని తెలిపారు. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, మార్గదర్శి, కపిల్ చిట్ ఫండ్స్ తో పాటు ఇతర బ్యాంకులు, చిట్ ఫండ్ సంస్థల అధికారులు కూడా తమ పెండింగ్ కేసులను ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజీకి ఆసక్తి ఉన్న కక్షి దారులు, న్యాయవాదులు ముందుగానే సంబంధిత కోర్టు లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించి తమ కేసులను ప్రత్యేక లోక్ అదాలత్ జాబితాలో చేర్పించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థి విజ్ఞాన్ మంథన్ కరపత్రం ఆవిష్కరణ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 6 (ప్రభాతవార్త):** దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద ఆన్‌లైన్ సైన్స్ ప్రతిభా పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ కరపత్రాన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా సామర్థ్యాలను వెలికితీసి, వాటిని మరింత ప్రోత్సహించేందుకు విద్యార్థి విజ్ఞాన్ మంథన్ వేదికగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీజీఈ ఎస్. మాధవరావు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి తోట మాధవరావు, భద్రాద్రి కొత్తగూడెం-ఖమ్మం జిల్లాల వీవీఎం కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిన రోడ్డు విస్తరణ పనులు..

- నిర్మాణ జాప్యంపై కలెక్టర్కు ఫిర్యాదు
- శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు

**అన్నపురెడ్డిపల్లి, జులై 06, ప్రభాతవార్త:**



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ. సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులు ఆలస్యంపై ప్రజలు ఆక్రోశిస్తున్నారు. అసంపూర్తిగా నిలిచిన రోడ్డు సమస్యపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానికులు ఫిర్యాదు చేశారు. మండల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఫోర్ వే. సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులు అటకెక్కడంతో... కంకర్ రోడ్డుపై వాహనాల రాకపోకలతో ఎగిసిపడుతున్న దుమ్ము ధూళితో వృద్ధులు, పిల్లలు, విద్యార్థులు , ప్రజలు శ్వాసకోస వ్యాధులు బారిన పడుతున్నారని. రోడ్డు పక్కన ఉన్న ఇళ్లలో దుమ్ము చేరి స్థానికులు దైనందిన జీవితంను గడుపుతున్నారని.ఆవేదన



వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో ఇళ్లల్లోకి వరద నీరు చేరి. ప్రజలు ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారని గోసను వెళ్లబుచ్చుకున్నారు. ప్రజా రోడ్డు సమస్య తీవ్రతపై అధికారులు చర్యలు తీసుకొని పరిష్కరించాలని కోరారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**పెనుబల్లి, జులై 06, ప్రభాతవార్త:**

పెనుబల్లి మండల మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వి.ఎం. బంజర్ నందు పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను స్థానిక హెచ్ఎం చిట్లూరి భాస్కర రావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా కోశాధికారి చలమాల విఠల్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం 15 వేల రూపాయలు ఇవ్వాలని, ఏప్రిల్ జూన్ పెండింగ్ పిల్లలను తక్షణమే రిలీజ్ చేయాలని, వంట పాత్రలో తక్కువ ఉన్న స్కూలుకు వంట పాత్రలో తక్షణమే అందించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు రాధ, గరిడేపల్లి లక్షి ్మ, చావల నిలమ్మ, లక్షి ్మ, తావు నాయక్ , వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,




# అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు ....

- 5 శాతం మంది వద్ద 41 శాతం సంపద కేంద్రీకృతమై ఉంది
- దేశంలో ఏ పార్టీకి లేని విధంగా సిపిఎంకు మాత్రమే పార్టీ నిర్మాణం ఉంది
- సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పోలేపల్లి సోమయ్య



**చింతకాని ప్రభాతవార్త జూలై 6:**

భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలో మొట్ట మొదటి గా తీర్మానం పెట్టింది కమ్యూనిస్టులేనని, దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా సిపిఎం కు మాత్రమే పార్టీ నిర్మాణం ఉందని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు పోలేపల్లి సోమయ్య అన్నారు మండల పరిధిలోని నాగులవంచలో వంకాయలపాటి రామయ్య కళ్యాణ మండపంలో సిపిఎం మధిర డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు సోమవారం తో ముగిశాయి మూడు రోజులపాటు ఈ రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రిన్సిపాల్ గా, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య వైస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. "పార్టీ కార్యక్రమం" అనే అంశాన్ని పోలేపల్లి సోమయ్య బోధించారు. 17 అక్టోబర్ 1920లో రష్యాలో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందన్నారు. ఆ రోజు నుంచి 1964 వరకు కమ్యూనిస్టు పార్టీకి కార్యక్రమం లేదన్నారు. 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పుట్టిందన్నారు. 1964 లోనే సిపిఎం కు పార్టీ కార్యక్రమాన్ని రూపొందించుకున్నట్లు తెలిపారు. భారతదేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కేవలం సిపిఎం కు మాత్రమే పార్టీ కార్యక్రమం ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీలతో సహా అన్ని పార్టీలకు భిన్నంగా సిపిఎం పార్టీ కార్యక్రమమే నిజమైనదగా దేశంలో నిలిచిపోయిందన్నారు. బొంబాయి, మద్రాస్, కలకత్తా అనేక మహానగరాలలో కార్మిక పోరాటాలు బలంగా జరిగాయి అన్నారు. రష్యా లో విప్లవం విజయవంతం కావడంతో ఆ స్ఫూర్తితో మన దేశంలో అనేక పోరాటాలు జరిగాయన్నారు. రష్యాలో విప్లవం విజయవంతమైన తర్వాత భారతదేశంలో అనేక రకాల పోరాటాలు జరిగాయన్నారు. బొంబాయిలో మొట్టమొదటి మహాసభ 16 వేల సభ్యత్వంతో జరిగిందన్నారు. కాంగ్రెస్ జాతీయ మహాసభలు జరిగిన ప్రతిసారి ఆనాడు కమ్యూనిస్టులు సంపూర్ణ స్వాతంత్రం కావాలని తీర్మానాలు చేశారని తెలిపారు. అన్ని రంగాలను ప్రభుత్వం పరం చేయాలని డిమాండ్ చేసింది కూడా కమ్యూనిస్టులే అని ఆన్నారు 1929లో చివరగా స్వరాజ్ అనే పదాన్ని చేర్చారన్నారు.

స్వాతంత్రం వచ్చిన తర్వాత కమ్యూనిస్టులోనే తీవ్ర భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి అన్నారు. అప్పటి మొట్టమొదటి ప్రధానమంత్రిగా జవహర్లాల్ నెహ్రూ ఉన్న సమయంలో కమ్యూనిస్టు నాయకులలో విభేదాలు ఏర్పడ్డాయన్నారు. జవహర్లాల్ నెహ్రూ సోషలిస్టు అని కమ్యూనిస్టు పార్టీ అవసరం లేదని డాంగే ఆధ్వర్యంలో కొంతమంది, జవహర్లాల్ నెహ్రూ బూర్జువా పెట్టుబడిదారీ ప్రతినిధి అని పుచ్చలపల్లి సుందరయ్య ఆధ్వర్యంలో మరికొంతమంది వాదించారన్నారు. చివరకు కమ్యూనిస్టులో తీవ్ర బేధాలు ఏర్పడి 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ విడిపోయి సిపిఎం గా ఏర్పడిందన్నారు. సిపిఎం మొట్టమొదటి కార్యదర్శిగా అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఎన్నికయ్యారన్నారు. మొట్టమొదటిగా 9 మందితో సిపిఎం పొలిట్ బ్యూరో ఏర్పడిందన్నారు. మనదేశంలో 12 కోట్ల మంది ఆదివాసీలు ఉన్నారన్నారు. 10 శాతం మంది చేతులో 50.2 శాతం భూమి ఉందన్నారు. దేశంలో 55 శాతం వారికి ఎటువంటి భూమి లేదన్నారు. ఒక శాతం మంది దగ్గర 40.1 శాతం సంపద కేంద్రీకృతమై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 శాతం మంది కౌలు రైతులే అన్నారు. 50 శాతం మంది ప్రజల వద్ద మూడు శాతం మాత్రమే సంపద ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని, అంబానీ సంపద విపరీతంగా పెరిగిపోయిందన్నారు. అదాని సంపద ఎనిమిది లక్షల అరవై కోట్లు అన్నారు. అంబానీ సంపద 8 లక్షల 41 వేల కోట్లు అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశాంగ విధానాన్ని పూర్తిగా మార్చి వేశారన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పూర్తిగా లొంగిపోయాడన్నారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో 73 లక్షల ఓట్ల పేద ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నంలో ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. వర్గ పోరాటం ద్వారానే సమాజం మార్పు చెందుతుంది అన్నారు. కమ్యూనిస్టులు వర్గ పోరాటాల నిర్వహించాలని, ఆ వర్గ పోరాటాలే వారికి ఆయుధాలుగా మారిపోవాలన్నారు. ఈ వర్గ పోరాటం ఆర్థికరంగంలో, సామాజిక రంగంలో, సైద్ధాంతిక, సాంస్కృతిక రంగంలో, రాజకీయ రంగాలలో జరగాలన్నారు. అప్పుడే కమ్యూనిస్టు పార్టీలు బలపడతాయన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదం పేరుతో మత ఘర్షణలు సృష్టించి అధికారంలోకి వస్తుందన్నారు. అయోధ్యలో ట్రస్ట్ సభ్యులే దొంగతనాలకు పాల్పడుతున్నారని, సుమారు 2500 కోట్ల రూపాయలను కాజేసారని ఆరోపణ వస్తున్నాయన్నారు. ఏ పార్టీకైనా కార్యక్రమం ముఖ్యమన్నారు. కేవలం సిపిఎం కి మాత్రమే పార్టీ కార్యక్రమం ఉందన్నారు. దాని ఆధారంగానే వర్గ పోరాటాలు నిర్వహించాలన్నారు.

**- నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు దక్కేవరకు సిపిఎం పోరాటం**

**- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు**

మధిర నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు దక్కేవరకు సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. భవిష్యత్తు కర్తవ్యాలు అనే అంశాన్ని మడిపల్లి గోపాలరావు బోధించారు. మధిర నియోజకవర్గంలో మొదటి విడతలో అనేకమంది అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని ఆరోపించారు. రెండవ విడతలోనైనా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోతే అర్హులైన వారిని సమీకరించి మధిర నియోజకవర్గ వ్యాప్తంగా పోరాటాలు ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు. డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మధిర నియోజకవర్గంలో సిపిఎం ను బలోపేతం చేయడానికి సిపిఎం శ్రేణులు అందరూ సైనికుల పని చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడారు.

**- ఉత్సాహ పూరితంగా మూడు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు:**

సిపిఎం నాగలవంచ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మధిర డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. మూడు రోజులు పాటు జరిగిన ఈ రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం నాగలవంచ గ్రామ శాఖలో ఆతిథ్యం ఇచ్చాయి. రాజకీయ శిక్షణ తరగతులను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయడంలో తరగతులకు హాజరైన ప్రతినిధులకు సౌకర్యాలు కల్పించడంలో విశేషమైన కృషి చేశారు. ఈ శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పలువురు ప్రతినిధులు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతంగా నిర్వహించిన వారిలో సిపిఎం నాగలవంచ నాయకులకు ప్రతినిధులు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. మూడు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులకు ఆతిథ్యం ఇచ్చిన నాగలవంచ నాయకులకు సిపిఎం మధిర డివిజన్ కమిటీ తరఫున మడిపల్లి గోపాలరావు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం నాగులవంచ నాయకులు తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, షేక్ హుస్సేన్, షేక్ చిన్న మీర, అనగాని వీరబాబు, కంభం శ్రీనివాసరావు, కందన బోయిన కొండలరావు, లింగం సైదులు, అనగాని కృష్ణ, అంబటి ఖాదర్ తదితరులు తరగతుల విజయవంతంలో ప్రతినిధులకు అవసరమైన భోజనాలు, ఇతర సౌకర్యాలు కల్పించడంలో విశేషమైన కృషి చేశారు.

## లక్ష్మీపురం, తూటికుంట్ల, గోవిందాపురం గ్రామలలో పామాయిల్ ప్లాంటేషన్ ప్రారంభం

**బోనకల్, ప్రభాతవార్త:**

బోనకల్ చింతకాని మండల కేంద్రంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ను స్థానిక రైతులచే మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు ప్రారంభించారు. రైతుల వ్యవసాయ భూమిలో 2907 ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించినారు. వ్యవసాయేతర పంటల్లో మంచి లాభాలు ఉన్న ఆయిల్ పామ్ తోట నాటుకోవడం మంచిదని, పామ్



ఆయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలు వేసుకొని ఆదాయ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ జజాల నవ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యూరియాను ఎలాంటి కొరత లేకుండా సరఫరా చేయాలి

**పెనుబల్లి, జూలై 06, ప్రభాతవార్త:**

రైతులకు అవసరమైన మేర యూరియాను ఎలాంటి కొరత లేకుండా సరఫరా చేయాలని, పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రామచంద్ర రావు బంజర్ గ్రామంలో సోమవారం జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు ఫర్టిలైజర్ యాప్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో యూరియా కొరత ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. యాప్‌లో సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయాల కారణంగా రైతులు గంటల తరబడి ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పాత విధానంలోనే యూరియా పంపిణీ చేపట్టాలని, రైతులకు అవసరమైన మేర నిల్వలు అందుబాటులో ఉంచి ఎలాంటి కొరత లేకుండా సరఫరా చేయాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. రైతుల ప్రయోజనాలను విస్మరిస్తే సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, ఖండేసత్యం, టి సునీత రాణి, అయినంపూడి లావణ్య, సింగిసాల తిరపయ్య, మరకాల ఎంకన్న, గామాస హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు పెండింగ్ గౌరవ వేతనం చెల్లించాలి

**కల్లూరు, జూలై 06, ప్రభాతవార్త:**

గత 2024 సంవత్సరం అక్టోబరు నవంబరు నెలల్లో కుల గణన సర్వే లో భాగంగా ఎన్యుమనేటర్లుగా విధులు నిర్వహించి ఇంటింటి సర్వే నిర్వహించే తగు సమాచారాన్ని అధికారులకు అందించామని, సర్వే విషయంలో విధులు నిర్మించిన ఐకెపి వివో ఏలు ,మెప్మా ఆర్పీలు, కు గౌరవ వేతనం అందలేదని, కొంతమందికి వారి వారి ఖాతాల్లో అందించారని, కానీ తమకు అందించలేదని ప్రభుత్వం తరవున అందించాల్సిన గౌరవ వేతనం చెల్లించాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి పత్రం అందించారు. తప్పనిసరిగా వేతనాలు అందించి న్యాయం



చేస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, ఐకెపి వివో ఏలు రజిత, అరుణ, మణి, మెప్మా ఆర్పీలు శివనాగలక్ష్మి, సునీత, రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, జూలై 06, ప్రభాతవార్త:**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు వారి బాబాయి నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఓదార్పునిచ్చారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి గ్రామానికి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పెద్ద బోయిన మల్లేశ్వర రావు, లక్కినేని రఘు, పెదకంటి రామకృష్ణ మేకల కృష్ణ బోబోలు



అప్పారావు పెద్ద బోయిన నారాయణరావు, రమేష్, కృష్ణ, శీలం శెట్టి కిరణ్, రామారావు, జనసేన నాయకులు కళ్యాణపు కిషోర్, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్‌లకు ఓవర్‌మేన్ పదోన్నతులు ఇవ్వాలి

### - జనరల్ మేనేజర్‌కు గుర్తింపు సంఘం వినతిపత్రం

**ఇల్లెందు అర్బన్, జూలై 6, ప్రభాతవార్త:** మైనింగ్ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించి, అర్హులైన మైనింగ్ సర్దార్‌లకు ఓవర్‌మేన్ గ్రేడ్‌బి పదోన్నతులు కల్పించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఇల్లందు ప్రాంత జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యకు సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం ఉప ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, శాఖ కార్యదర్శి ఎం.డి. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, 2016, 2017 బ్యాచ్‌లకు చెందిన సీనియర్ మైనింగ్ సర్దార్లు కేడర్ విధానం ప్రకారం మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన అనంతరం ఓవర్‌మేన్ గ్రేడ్ బి పదోన్నతికి అర్హులైనా ఖాళీలు లేవు అనే కారణంతో వారి పదోన్నతులను అనవసరంగా నిలిపివేశారని ఆరోపించారు. పదోన్నతులు ఇవ్వకుండానే సీనియర్ మైనింగ్ సర్దార్‌లతో ఓవర్‌మేన్ విధులు నిర్వహింపజేస్తున్నారని, దీనివల్ల సంస్థలో వాస్తవంగా ఉన్న ఓవర్‌మేన్ అవసరం, ఖాళీలు ప్రతిబింబించడం లేదన్నారు. ఫలితంగా ఖాళీలు కృత్రిమంగా తగ్గినట్లు




కనిపిస్తూ, అర్హులైన ఉద్యోగుల పదోన్నతులు దాదాపు మూడు సంవత్సరాలుగా ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితి కేడర్ విధానం లక్ష్యాలకు, ఉద్యోగుల న్యాయమైన హక్కులకు విరుద్ధమని తెలిపారు. కేడర్ విధానం ప్రకారం అర్హులైన సీనియర్ మైనింగ్ సర్దార్‌లందరికీ తక్షణమే ఓవర్‌మేన్ గ్రేడ్‌బి పదోన్నతులు కల్పించాలని, అప్పటి వరకు వారికి ఓవర్‌మేన్ విధులు అప్పగించకూడదని యాజమాన్యాన్ని కోరారు. అర్హులైన ఉద్యోగులందరికీ వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం.డి. నజీర్ అహ్మద్, వంశీకృష్ణ, ప్రసన్న కుమార్, అజీమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి భూముల ఆక్రమణలను తొలగించండి

### - గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఐ

**ప్రభాతవార్త కలెక్టరేట్ జులై 6:**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలో కొందరు సంపన్నులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్ఎస్పి స్థలాలను ఆక్రమించి స్థిర నివాసాలు ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నాడు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ మాట్లాడుతూ 12 వ డివిజన్లో ఎన్ఎస్పీ కాలువలకు సంబంధించిన స్థలాలను ఆక్రమించుకొని దుకాణాలను ఏర్పాటు చేసి అద్దెలకు ఇస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇదే ప్రాంతంలో పేదలు నివసిస్తుంటే న్యాయస్థానాల ద్వారా పేదలను వెళ్లగొట్టేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులే ఇప్పుడు ఆక్రమణలకు పాల్పడుతున్నారని గాంధీ ఆరోపించారు. కొందరైతే 58, 59 జీవోలను ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు దరఖాస్తు చేశారని వీటిని పరిశీలన చేసి తిరస్కరించాలని కోరారు ప్రభుత్వ స్థలంలో గ్రీన్ పార్కును ఏర్పాటు చేయాలని ఆక్రమణదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆముదాల వెంకన్న,, అక్రమ్, సత్యనారాయణ, రమణ, స్వామి, వెంకట్, ముత్తయ్య, సైదులు, భాస్కర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.